www.vaarthavedhikasurya.com
RNI: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

SCAN ME

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 4 | ఆదివారం | 08, జూన్ 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥



## తెలంగాణ రైతాంగానికి కెసిఆర్ శ్రీరామరక్ష

- కాంగ్రెస్, బిజెపిలు గోదావరి,కృష్ణ దోపిడీలపై మాట్లాడరు
- కాళేశ్వరంపై కావాలనే పదేపదే అబద్దాల ప్రచారం
- మాజీమంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

**హైదరాబాద్,జూన్7(వార్త వేదిక సూర్య):** గోదావరి, కృష్ణా జలాల విషయంలో రాష్ట్ర రైతాంగానికి, రైతాంగ ప్రయోజనాలకు ఎప్పటికైనా కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న నిందలు, దందాలు,

మిగతా 2లో..



## బనకచర్లపై కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు

- ఎపి ప్రభుత్వం కేంద్రానికి డీపిఆర్ ఇచ్చింది
- సీఎం రేవంత్ కూడా జలవనరుల శాఖను కలవాలి
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్,జూన్7(వార్త వేదిక సూర్య):** బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. బనకచర్ల మీద కేంద్రం నిర్ణయం తీసుకోలేదని తేల్చి చెప్పారు. గోదావరి జలాల పంపిణీ మేరకు తెలంగాణకు అన్యాయం జరగవద్దని, ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని

మిగతా 2లో..



## వచ్చే ఐదురోజులు వానలే వానలు

- వాతావరణ శాఖ చల్లటి కబురు

**హైదరాబాద్,.జూన్7(వార్త వేదిక సూర్య):** రాష్ట్ర ప్రజలకు వాతావరణశాఖ శుభవార్త చెప్పింది. నైరుతి రుతుపవనాల ఆగమనంతో వర్షాలు కురిశాయి. ప్రస్తుతం వర్షాలు ముఖం చాటేయడంతో.. మళ్లీ ఎండలు దంచికొడు తున్నాయి. భానుడు ప్రతాపం చూపుతుండడంతో జనం బెంబేలెత్తిపోతున్నారు. అయితే, ద్రోణి ప్రభావంతో తెలం గాణలో రాగల ఐదురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. ఉరుములు, మెరుపులు, గంటకు 3040 కిలో మీటర్ల ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ

మిగతా 2లో..

## కేబినేట్ విస్తరణకు హైకమాండ్ గ్రీన్ సిగ్నల్..!?

- నేడు మంత్రివర్గ ప్రమాణస్వీకారం
- రాజ్‌భవన్‌లో ఏర్పాట్లకు ఆదేశాలు
- ముగ్గురు లేదా నలుగురు ప్రమాణ స్వీకారం!
- ఏయే వర్గాలకు ఛాన్స్ దక్కేది సస్పెన్స్

**హైదరాబాద్,జూన్ 7 (వార్త వేదిక సూర్య):** తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై కొనసాగుతున్న ఊహాగానాలకు తెరపడింది. ఎట్టకేలకు మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆదివారం తెలంగాణ కేబినెట్ విస్తరణ జరుగనుందని సమాచారం. మంత్రివర్గంలో కొత్తగా ముగ్గురికి చోటు దక్కనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఇప్పటి వరకు 12 మంది కేబినెట్‌లో మంత్రులుగా ఉన్నారు. మరో ఆరు స్థానాలను భర్తీ చేయాల్సి ఉంది. అయితే ఏడాదిన్నరకు పైగా కేబినెట్ విస్తరణ జరగలేదు. దీంతో కాంగ్రెస్ పార్టీలో ఆశావాహుల సంఖ్య పెరిగింది. తమకు అవకాశం ఇవ్వాలంటూ అధిష్టానం చుట్టూ నేతలు తిరుగుతున్న పరిస్థితి. ఇటీవల మీనాక్షి నటరాజన్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్‌గా నియమితులైన తర్వాత ఆశావాహులంతా కూడా ఆమె కలిసి మంత్రి పదవి కోసం వినతులు చేశారు. కొత్తగా ఎన్నికైన నేతలు, సీనియర్ నేతలు తమకు అవకాశం కల్పించాల్సిందిగా సీఎం రేవంత్ రెడ్డితో పాటు, ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ పెద్దలను కలుస్తున్నారు. ఈ క్రమంలో మంత్రి వర్గ విస్తరణపై కాంగ్రెస్ హైకమాండ్ సంకేతాలు ఇచ్చింది. ఈ క్రమంలో నేడు మంత్రి వర్గ విస్తరణ ఉండే అవకాశాలు కన్పిస్తున్నాయి. దీనిపై రాజ్‌భవన్ నుంచి అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. మంత్రివర్గ విస్తరణకు సంబంధించి ఏర్పాట్లు చేయాల్సిందిగా రాజ్‌భవన్ వర్గాలను సీఎం కోరినట్లు తెలుస్తోంది. కేబినెట్ విస్తరణలో ముగ్గురికి చోటు దక్కే అవకాశం ఉందని,అయితే ఈ ముగ్గురు ఎవరనే దానిపై ఉత్కంఠ నెలకొంది. మంత్రి వర్గంలో చోటు దక్కించుకునేందుకు అనేక మంది పోటీపడుతున్నారు. ఎస్సీ సామాజిక వర్గం నేతలు, రెడ్డి సామాజిక వర్గం నేతలు మంత్రి వర్గంలో స్థానం కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు ఎస్సీ సామాజికవర్గానికి కేబినెట్‌లో ప్రాధాన్యత లేదు. ముదిరాజ్‌లకు కచ్చితంగా అవకాశం ఇస్తానని గత ఎన్నికల సమయంలో సీఎం రేవంత్ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. అంతేకాకుండా మైనార్టీలకు కూడా కేబినెట్‌లో చోటు లభించలేదు. ఈ క్రమంలో రేపటి కేబినెట్ విస్తరణలో బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు చెందిన ఎమ్మెల్యేలకు చోటు లభించే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. ఓసీ సామాజిక వర్గానికి లేకుండా బీసీ, ఎస్సీ సామాజిక వర్గాలకు చెందిన వారికి మాత్రమే ఇచ్చే అవకాశం ఉందని కూడా ప్రచారం జరుగుతోంది.



మాజీమంత్రి సుదర్శన్‌రెడ్డికి మంత్రివర్గంలో కచ్చితంగా చోటు ఇవ్వాల్సిందేనని కొందరు నేతలు పట్టుబడుతున్నట్టు సమాచారం. ఇప్పటికే కసరత్తు చేసిన పేర్లను పార్టీ అధిష్ఠానానికి నివేదించినట్టు తెలుస్తోంది. ఈరోజు రాత్రికి లేదా రేపు ఉదయానికి మంత్రివర్గంలోకి తీసుకునేవారి పేర్లపై స్పష్టత వచ్చే అవకాశముంది. ఆదివారం ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహణకు గవర్నర్ జిష్ణుదేవ్‌శర్మకు సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. రేపు నాలుగైదు ముహుర్తాలు ఖరారు చేసినట్లు సమాచారం. అయితే కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి పేర్లు నిర్ధరణ అయ్యాక.. ఏ ముహుర్తంలో ప్రమాణస్వీకారం ఉంటుందో స్పష్టత వచ్చే అవకాశం ఉంది. పార్టీ ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌తో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికే పలు దఫాలుగా చర్చించారు.



## కేబినేట్‌లోకి విజయశాంతి?

- హైదరాబాద్‌లో జోరుగా ప్రచారం
- ప్రచారంలో రాజగోపాల్ రెడ్డి, వివేక్‌ల పేర్లు

**హైదరాబాద్,జూన్7(వార్త వేదిక సూర్య):** రాష్ట్ర మంత్రివర్గంలో ఎవరెవరికి చోటు దక్కుతుందనే విష యంలో అప్పుడూ ఊహాగానాలు మొదలయ్యాయి. ఈ క్రమంలో గ్రేటర్ హైదరాబాద్ ప్రాంతానికి చోటు దక్కే అవకాశాలు అధికంగా కనిపిస్తున్నాయి. మంత్రివర్గ విస్తరణ జరగనున్నదనే ప్రచారం జోరుగా సాగుతున్న నేపథ్యంలో గ్రేటర్ హైదరాబాద్



నుంచి ఎమ్మెల్సీ విజయశాంతికి మంత్రి పదవి ఖాయం అనేది సర్వత్రా చర్చ మొదలైంది. అలాగే వివేక వెంకట్ స్వామి, కోమటిరెడ్డి రాజగోపాల్‌లకు కూడా చోటు దక్కవచ్చని ప్రచారం సాగుతోంది. గతంలో గ్రేటర్ నుంచి రాష్ట్రమంత్రి వర్గంలో ప్రాతినిథ్యం ఉండేది. ప్రస్తుతం లేదు. అయితే, ఎన్నికల్లో గ్రేటర్ నుంచి కాంగ్రెస్ పార్టీ

మిగతా 2లో..

## నగరంలో కొత్తగా 65వేల ఆటోలకు అనుమతి

- ఎలక్ట్రిక్, సీఎన్జీ, ఎల్పీజీ ఆటో రిక్షాలకు చోటు
- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం
- రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్,జూన్7(వార్త వేదిక సూర్య):** హైదరాబాద్ నగరంలో పెరుగుతున్న జనాభా కారణంగా వాహనాల సంఖ్య కూడా రోజురోజుకు పెరుగుతూ వస్తోంది. దీంతో వాయు కాలుష్యం నుంచి నగరాన్ని కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా



పెట్రోల్, డీజిల్ లేని 65 వేల కొత్త త్రీ వీలర్ ఆటో రిక్షాలకు అనుమతిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నగరంలో కొంతకాలంగా కొత్త ఆటో రిక్షాలకు పరిమితి ఉంది. అయితే కొత్త ఆటో రిక్షాలకు పరిమిట్లు ఇవ్వడానికి లేదు. దీంతో ఆ పరిమితిని సడలిస్తూ జీహెచ్ఎంసీ, ఓఆర్ఆర్ లోపల పరిమిత సంఖ్యలో ఎలక్ట్రిక్, సీఎన్జీ, ఎల్పీజీ ఆటో రిక్షాలకు అనుమతి ఇస్తూ జీవో నెంబర్ 263 విడుదల

మిగతా 2లో..

## కమిషన్ ముందు వాస్తవాలు ఉంచుతా..!

- కాళేశ్వరం విచారణకు హాజరవుతా
- కాళేశ్వరంపై ఎవ్వరికీ భయపడేది లేదు
- కాళేశ్వరం ద్వారా లక్ష ఎకరాలకు పైగా నీరందిచిన ఘనత మాది
- నీళ్లు ఇవ్వలేదని కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తోంది
- విచారణకు వెళ్లడం ద్వారా నిజాలు నిరూపిస్తా
- మాజీమంత్రి హరీష్ రావు వెల్లడి




**హైదరాబాద్,.జూన్7(వార్త వేదిక సూర్య):** కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరవుతానని కాళేశ్వరం కమిషన్ విచారణపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం కమిషన్‌కు తాము భయపడు తున్నామని సీఎం రేవంత్ రెడ్డికి ఎవరు చెప్పారని ప్రశ్నించారు. కాళేశ్వరం కమిషన్

మిగతా 2లో..

## రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్ విషప్రచారం

- కాళేశ్వరంపై తప్పుడు ప్రచారాల గందరగోళం
- నీళ్లిచ్చి కన్నీళ్లు తుడిచిన ఘనత కెసిఆర్‌ది
- ఈ ప్రాజెక్టు వల్లనే యాసంగిలోనూ పంటలు
- వాస్తవాలు-దుష్ప్రచారాలపై హరీష్ రావు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్

**హైదరాబాద్,జూన్7(వార్త వేదిక సూర్య):** రాజకీయ లబ్ధి కోసమే కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లు కుంగితే మొత్తం కాళేశ్వర ప్రాజెక్టు కూలినట్లు చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీళ్లిచ్చి కన్నీళ్లు తుడిచిన కేసీఆర్‌పై అభాండాలు వేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్, బీజేపీ కలిసి తెలంగాణ గొంతు పిసికే ప్రయత్నం చేస్తున్నాయని చెప్పారు. కాళేశ్వరంపై ప్రజలకు వాస్తవాలు తెలియాలని, తాము చెప్పే విషయాలు నూటికి నూరుపాళ్లు నిజమన్నారు. 'కాళేశ్వరం ప్రాజెక్టుపై దుష్ప్రచారాలువాస్తవాలు' అనే పేరుతో తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'కాళేశ్వరం అంటే 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 19 సబ్‌స్టేషన్లు, 21 పంప్‌హౌస్‌లు, 203 కి.మీ సొరంగాలు, 1,531 కి.మీ గ్రావిటీ



కాలువలు, 98 కి.మీ ప్రెజర్ మెయిన్స్, 141 టీఎంసీల స్టోరేజీ కెపాసిటీ, 530 మీటర్ల ఎత్తుకు నీటి ఎత్తిపోతలు. తమ్మిడిహట్టి నుంచి ఎల్లంపల్లికి నీరు ఎత్తిపోసేలా మొదట రూపకల్పన చేశారు. తమ్మిడిహట్టి వద్ద నీళ్లు తక్కువ ఉంటాయని ప్రాజెక్టును మేడిగడ్డకు మార్చాం. మేడిగడ్డ బ్యారేజీని 7 బ్లాకులుగా 85 పియర్లుగా నిర్మించారు.

మిగతా 2లో..



## కావాలనే ఈటల కమిషన్ ముందు అబద్దాలు

- కాళేశ్వరం వివాదంలోకి లాగే యత్నం
- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వివరణ
- సుమోటోగా కమిషన్ ముందు హాజరవుతానని వెల్లడి

**హైదరాబాద్,జూన్7(వార్త వేదిక సూర్య):** కాళేశ్వరం వివాదంలోకి తనను కావాలని లాగుతున్నారని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. కాళేశ్వరం కమిషన్ ఎదుట మాజీ మంత్రి ఈటల అబద్ధాలు చెప్పారన్నారు. సబ్ కమిటీకి, కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధం లేదని.. మేడిగడ్డ ప్రాజెక్టుకు అనుమతులు ఇచ్చిన తర్వాత కమిషన్ వేశారని చెప్పారు. కాళేశ్వరం విషయంలో మాజీ మంత్రి ఈటల చేసిన ప్రకటన పూర్తిగా అవాస్త వమని చెప్పారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కమిషన్ ముందు ఈటల అబద్ధాలు చెప్పాల్సిన

మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# కేబినెట్‌లోకి విజయశాంతి?

(మొదటి పేజీ తరువాయి)

అభ్యర్థులెవరూ విజయం చేజిక్కించుకోలేదు. దీంతో గ్రేటర్ హైదరాబాద్ ప్రాంతానికి రాష్ట్ర క్యాబినెట్ దక్కలేదు. నామినేటెడ్ కేటగిరిలోనూ పలువురు ఎమ్మెల్సీలుగా నియమితులయ్యారు. అందులో విజయశాంతి ఒకరు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టాక.. రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి, ఖైరతాబాద్ నియోజకవర్గాలకు చెందిన వారు కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో ప్రస్తుత గ్రేటర్‌కు మంత్రి పదవి రావడం ఖాయమనేది, అందులో విజయశాంతి పేరు అధికంగా వినిపిస్తున్నది. ఎన్నికల్లో పార్టీ తరఫున ప్రచారం చేశారు. అధికారం వచ్చాక ఏమీ అడగలేదని, ఎమ్మెల్సీ పదవిని పిలిచి ఇచ్చారనేది టాక్ ఉన్నది. ప్రస్తుతం రాష్ట్ర మంత్రివర్గం 11 మందితో ఉండగా అందులో ఇద్దరు మహిళలు కొండా సురేఖ, సీతక్కలకు మాత్రమే మంత్రి పదవి లభించింది. ఉన్న వారిలోనూ 1:3 గా చూసినా మరో మహిళకు మంత్రివర్గంలో చోటుకల్పించాల్సిన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనూ విజయశాంతికి మంత్రి పదవి లభించే అవకాశాలు అధికంగా కనిపిస్తున్నాయి. దీనికి తోడు సినీరంగానికి చెందిన ఆమెకు మంత్రి పదవి ఇవ్వడం వల్ల చలనచిత్ర పరిశ్రమ కాంగ్రెస్‌కు అనుకూలంగా మారే దిశగా ప్రయత్నం చేసినట్లుగా ఉంటుందనేది రాజకీయ వర్గాల్లోని అభిప్రాయం. ఇకపోతే వివేక్ వెంకటస్వామి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిల పేర్లుకూడా వినిపిస్తున్నాయి. రాహుల్ వీరిద్దరికీ హామీ ఇచ్చారని ప్రచారం. అయితే ఎవరెవరు అదృష్టవంతులో ఆదివారం ఉదయానికి తేలనుంది.

## నగరంలో కొత్తగా 65వేల ఆటోలకు అనుమతి

(మొదటి పేజీ తరువాయి)

చేసింది. నగరంలో జనాభా అపారమైన పెరుగుదల కారణంగా ఆటో రిక్షా పర్మిట్లకు డిమాండ్ పెరిగింది. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం డీజిల్, పెట్రోల్ వాహనాలను సంబంధించిన ఆటోలకు రెట్రో ఫిట్‌మెంట్ చేసి వాటి ఇంజిన్లు ఎలక్ట్రిక్, సీఎన్జీ, ఎల్పీజీ లాగా మార్చుకోవడానికి 25 వేల వాహనాలకు అనుమతి ఇచ్చింది. అయితే ఇప్పటివరకు ఉన్న డీజిల్, పెట్రోల్ ఆటో రిక్షాల ట్రాన్స్‌ఫర్, డీజిల్, పెట్రోల్‌తో నడిచే కొత్త ఆటో రిక్షాలకు ఓఆర్ఆర్ పరిధిలో అనుమతించబడవు అని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. డిమాండ్ కు తగ్గట్లుగా ప్రజా రవాణాను మెరుగు పరుస్తూనే నగర కాలుష్యాన్ని తగ్గించవచ్చు. అందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ ఆదేశాలతో 65 వేల కుటుంబాలకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు. ఓఆర్ఆర్ లోపల కొత్త ఆటోలకు పరిమిత సంఖ్యలో అనుమతిస్తూ రవాణాశాఖ ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు ఎలక్ట్రిక్, సీఎన్జీ, ఎల్పీజీ ఆటోలకు అనుమతిస్తూ జీవో 263 విడుదల చేసినట్లుగా మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఓఆర్ఆర్ లోపల కొత్తగా 20 వేల ఎలక్ట్రిక్, 10 వేల ఎల్పీజీ ఆటోలకు అనుమతిస్తున్నామని వివరించారు. 10 వేల సీఎన్జీ ఆటోలకు అనుమతిస్తున్నామని వెల్లడించారు. 25 వేల డీజిల్, పెట్రోల్ ఆటోలకు రెట్రో ఫిట్‌మెంట్ చేయడానికి అనుమతిస్తు ఇస్తున్నట్లు తెలిపారు. 25 వేల ఆటోలను ఎలక్ట్రిక్, సీఎన్జీ, ఎల్పీజీలుగా మార్చడానికి అనుమతిచ్చామన్నారు.

## వచ్చే ఐదురోజులు వానలే వానలు

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రం తెలిపింది. దక్షిణ మధ్య మహారాష్ట్ర నుంచి ఉత్తర ఇంటీరియర్ కర్నాటక, తెలంగాణ మీదుగా కోస్తా ఆంధ్ర వరకు సగటు సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో ఉన్న ఉపరితల ద్రోణి బలపడిందని పేర్కొంది. ఉత్తర ఇంటీరియర్ కర్నాటక, పరిసర ప్రాంతాల్లో సగుట సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తుల ఉన్న ఉపరితల ఆవర్తనం బలహీనపడిందని తెలిపింది. శనివారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, సూర్యాపేట, నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొంది. రాబోయే ఐదు రోజుల్లో తెలంగాణలోని పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.ఆదివారం నాడు ఆదిలాబాద్, కుమ్రంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్ సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూలు, వనపర్తి నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉంది. అన్ని జిల్లాల్లో 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉంది. సోమవారం నాడు ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూలు, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ, గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.

మంగళవారం నాడు నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూలు, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉంది. బుధవారం నాడు జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూలు, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉందని వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఐఎండీ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

## కావాలనే ఈటల కమిషన్ ముందు అబద్ధాలు

(మొదటి పేజీ తరువాయి)

అవసరమేంటి? ఈటల ఆనాలోచితంగా వాంగ్మూలం ఇచ్చారా? అలాంటి పరిస్థితులు వచ్చాయా? తప్పుడు ప్రకటనలతో ఎక్కువ రోజులు మభ్యపెట్టలేరు. కాళేశ్వరంపై సబ్ కమిటీ ఎప్పుడూ నివేదిక ఇవ్వలేదు. వివరాలన్నీ కమిషన్ దృష్టికి తీసుకెళ్తాను. నేను సుమోటోగా కమిషన్ ముందుకు వెళ్తాను. ప్రాణహితపై మాత్రమే స్టేటస్ రిపోర్టు ఇచ్చాం. పెండింగ్ ప్రాజెక్టులపై మాత్రమే తెలంగాణ ప్రభుత్వం కమిషన్ వేసిందని తుమ్మల స్పష్టం చేశారు. ఈటల రాజేందర్ చేసిన ప్రకటన అవాస్తవమని.. కమిషన్ ముందు అబద్దాలు చెప్పాల్సిన అవసరం ఏంటని.. ప్రశ్నించారు. ఈటెల తన వాంగ్మూలాన్ని అనాలోచితంగా ఇచ్చారా లేక ఇవ్వాల్సిన పరిస్థితులు వచ్చాయా అని అడిగారు. తప్పుడు ప్రకటనలతో ఎక్కువ రోజులు మభ్యపెట్టలేరని పేర్కొన్నారు. తాను సుమోటోగా కాళేశ్వరం కమిషన్ ముందుకు వెళ్తానని మంత్రి తెలిపారు. కాళేశ్వరంపై సబ్‌కమిటీ ఎప్పుడూ నివేదిక ఇవ్వలేదని.. అందుకు సంబంధించిన వివరాలన్నీ కమిషన్ దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ప్రాణహితపై మాత్రమే స్టేటస్ రిపోర్టు ఇచ్చామని.. పెండింగ్ ప్రాజెక్టులపై మాత్రమే కమిషన్ వేశారని పేర్కొన్నారు. కమిషన్ అడిగిన ప్రశ్నలకు ఈటెల పొంతనలేని సమాధానం ఇచ్చారని, ఆయన చెప్పిన సబ్ కమిటీ.. కాళేశ్వరం కోసం వేసింది కాదన్నారు. కాళేశ్వరంకు శాంక్షన్ ఇచ్చిన తర్వాత పెండింగ్ ప్రాజెక్టుల కోసం వేసిన సబ్ కమిటీ అదని తుమ్మల క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు. ప్రాణహిత, దేవాదుల, కాంతలపల్లి, తుపాకుల గూడెం పనుల కోసం సబ్ కమిటీ వేశారని మంత్రి తుమ్మల అప్పటి బీఆర్ఎస్ పాలనా సమయంలో జరిగిన విషయాల్ని గుర్తు చేసుకున్నారు. ఆ సబ్ కమిటీ కాళేశ్వరం బ్యారేజీలపై ఎలాంటి నివేదిక ఇవ్వలేదని.. కాళేశ్వరం నిర్మాణానికి సబ్ కమిటీ ఆమోదం తెలిపిందనడం అబద్ధమని మంత్రి చెప్పారు. కాళేశ్వరం కేబినెట్ ఆమోదం పొందలేదని మంత్రి తుమ్మల తేల్చిచెప్పారు.

# కమిషన్ ముందు వాస్తవాలు ఉంచుతా..!

(మొదటి పేజీ తరువాయి)

ముందు వాస్తవాలను ఉంచుతామని చెప్పారు. కాళేశ్వరంపై కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని పటాపంచలు చేస్తామని తెలిపారు. బీజేపీకి ఎన్‌డీఎస్‌ఏ జేబు సంస్థలా మారిందని ఆయన పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు రాష్ట్రానికి కల్పతరువని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా మొత్తం 20 లక్షల 33 వేల 572 ఎకరాలకు సాగునీరు అందిస్తే, ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వలేదని కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఒక ఏడాది కరువు వస్తే, ఎస్సారెస్పీకి కూడా నీళ్లను రివర్స్ పంపింగ్ చేశామన్నారు.

తెలంగాణ భవన్‌లో కాళేశ్వరం ప్రాజెక్టుపై హరీశ్ రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మిడ్ మానేర్ నుంచి ఎల్ఎండీకి నీళ్లు తెచ్చి, అక్కడి నుంచి ఎస్సారెస్పీ స్టేజ్ 1కు నీళ్లిచ్చామన్నారు. ఎస్సారెస్పీ స్టేజ్ 2లో తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ దాకా నీరు అందించామని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం కాళేశ్వరం నీళ్లు పంపించి పంటలు కాపాడిందని తెలిపారు. ఇది వాస్తవమైన రిపోర్టు అని, నీటి పారుదలశాఖ అధికారులిస్తున్న నివేదిక అని వెల్లడించారు. కానీ కాంగ్రెస్ నాయకులు 50 వేల ఎకరాలే పారిందని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ఏర్పడక ముందు గోదావరి జలాల సద్వినియోగానికి ఎవరూ కృషి చేయలేదు. 2007 నుంచి 2014 వరకు కేంద్రంలో, మహారాష్ట్రలో, ఏపీలో కాంగ్రెస్ ప్రభుత్వాలే ఉన్నప్పటికీ తుమ్మిడి హట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణం కోసం కేంద్రం నుంచి ఏ అనుమతి సాధించలేదు.

బీఆర్ఎస్ పార్టీలో ఆలోచన చేసినం, తెలంగాణ పచ్చబడాలంటే గోదావరి జలాలే కావాలనుకున్నం. గోదావరి నది 1465 కిలోమీటర్లు ప్రవహిస్తుంటే, అందులో 750 కిలోమీటర్లు తెలంగాణలోనే ప్రవహిస్తున్నది. ఉమ్మడి ఏపీ రాష్ట్రంలో 1480 టీఎంసీల కేటాయింపులుంటే, తెలంగాణ వాటా 969 టీఎంసీలు. కానీ, వాస్తవంగా అందులో తెలంగాణ వాడకం ఏనాడూ 400 టీఎంసీలు మించలేదు. 2014 వరకు తెలంగాణలో గోదావరిపై కట్టిన ప్రాజెక్టులు ఎస్సారెస్పీ, దేవాదుల మాత్రమే. తెలంగాణ ఉద్యమం ఉప్పెనలా వస్తే, తలొగ్గిన కాంగ్రెస్ ప్రభుత్వం.. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుకు రూపకల్పన చేసింది. అక్కడ నీటి లభ్యత ఉండదు. ప్రాణహితచేవెళ్ల నీటి నిల్వ సామర్థం కేవలం 11 టీఎంసీలు మాత్రమే. కాళేశ్వరం ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థం 141 టీఎంసీలు.. రెండింటి మధ్య ఎంత తేడా.. 2014 వరకు కాంగ్రెస్ నాయకులు సర్వే, మొబిలైజేషన్ అడ్వాన్సుల కింద రూ.2328 కోట్లు కాంట్రాక్టర్లకు ఇస్తే, పనులు జరగనేలేదు. ఇందులో తటెడు మట్టి కూడా ఎత్తకుండా మొబిలైజేషన్ అడ్వాన్సుల పేరిట రూ.1052 కోట్లు కాంగ్రెస్ ప్రభుత్వం స్వాహా చేసిందని స్వయంగా కాగ్ తన రిపోర్టులో వెల్లడించింది. ఇట్లా ఆ పైసలు కాంగ్రెస్ నాయకులు తీసుకొని జేబులు నింపుకున్నరు. అప్పుడు మంత్రులుగా ఉన్నది కూడా ఇదే కోమటిరెడ్డి, ఉత్తమ్, శ్రీధర్ బాబులే. ఆనాడు రేవంత్ రెడ్డి తెలుగుదేశం పార్టీలో ఉండి విమర్శించిండు.

జలయజ్ఞం కాదు.. ధనం యజ్ఞం అన్నడు. కానీ ఈరోజు రేవంత్ రెడ్డే కాంగ్రెస్ అవినీతిని వెనకేసుకొస్తున్నడు. ఈ మధ్య ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడిండు. ప్రాణహిత చేవెళ్ల కోసం మేం రూ.10 వేల కోట్లు ఖర్చు పెట్టినం, ఇంకో రూ.20 వేల కోట్లు పెడితే అయిపోతుండె అన్నడు. నేను లెక్కలన్నీ తీయిస్తే కాంగ్రెస్ ఖర్చు చేసింది రూ.3700 కోట్లు మాత్రమేనని తేలింది. ఎందుకీ గోబెల్స్ ప్రచారం?. ప్రాజెక్టు ఖర్చు పెరిగిందని దుష్ప్రచారం చేస్తున్నరు ఈ కాంగ్రెస్ నాయకులు. 2007లో రూ.17,875 కోట్లకు జీవో ఇచ్చి, ఏ పని చేయకుండానే ప్రాజెక్టు ఖర్చును రూ.38,500 కోట్లకు పెంచింది కూడా వీళ్లే. ఆ తర్వాత కేంద్రానికి పంపినపుడు రూ.40,300 కోట్లకు పెంచారు ఇదే కాంగ్రెస్ నాయకులు. ఇదీ వీళ్ల నిర్వాకం అని హరీశ్‌రావు అన్నారు. కాళేశ్వరం కమిషన్ ముందు విచారణకు వెళ్తామని హరీశ్ రావు చెప్పారు. ఇక్కడ ఎవరూ భయపడడం లేదని తెలిపారు. తమకేం భయం లేదని, బాజాప్తా విచారణకు హాజరవుతామని స్పష్టం చేశారు.

# తెలంగాణ రైతాంగానికి కెసిఆర్ శ్రీరామరక్ష

(మొదటి పేజీ తరువాయి)

చందాలు.. ఇదే కాంగ్రెస్ పాలన అని విమర్శించారు. నీళ్ల విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, బీజేపీ దుష్ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లలో ఒక దగ్గర పగుళ్లు వస్తే దాన్ని పట్టుకొని దున్నపోతు ఈనిందని కాంగ్రెస్ వాళ్లు అంటే.. దాన్ని పట్టుకొని దుడ్డెని కట్టేయమని బీజేపీ వాళ్లు అంటున్నారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు తెలంగాణ భవన్‌లో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 'తెలంగాణ ఉద్యమానికి శీర్షిక నీళ్లు, నిధులు, నియామకాలు. అందుకే పదేండ్ల కేసీఆర్ ప్రభుత్వం ఈ మూడు రంగాల్లో సంపూర్ణమైన న్యాయం చేసింది. నీళ్ల విషయంలో కృష్ణా, గోదావరిలో ప్రతీనీటి బొట్టును ఒడిసిపట్టి చుక్క నీటిని వదలకుండా కాళేశ్వరం లాంటి ప్రాజెక్టును కాలంతో పోటీపడి కట్టినా, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని దాదాపు 90 శాతం పూర్తిచేసినా, సీతారామ ప్రాజెక్టును కూడా 90 శాతం పూర్తిచేసి తెలంగాణ రైతాంగం ప్రయోజనం కోసం కేసీఆర్ సర్కారం నిరంతరం పనిచేసింది. కానీ నేడు నీళ్లు, నిధులు, నియామకాలు అనే శీర్షిక ఎక్కడో పోయింది. ఇవాళ రాష్ట్రంలో జరుగుతున్న నిందలు, దందాలు, చందాలు. బీఆర్ఎస్ మీద నిందలు, బిల్డర్లు కాంట్రాక్టర్లతో దందాలు, రాహుల్ గాంధీకి చందాలు.. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పని ఇది. నిస్సిగ్గుగా రాష్ట్ర ముఖ్యమంత్రి గానీ, బీజేపీ నీళ్ల విషయంలో చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టడానికి హరీశ్‌రావు వివరంగా సమాచారం అందిస్తారు. గుజరాత్‌లో మార్బీ అనే ప్రాంతంలో ఒక పెద్ద బ్రిడ్జి కూలి పోయి 140 మంది చనిపోయినా ఏ ఎన్‌డీఎస్ఏ పోదు, ఏజెన్సీ పోదు. ఆ 140 మంది

చావులకు ఫలానావాడు బాధ్యుడని ఏ ఏజెన్సీ గానీ, కేంద్ర ప్రభుత్వం గానీ మాట్లాడదు. బీహార్‌లో నాలుగు రోజులకి ఒక బ్రిడ్జి కూలిపోతున్నా అడిగే నాథుడు లేడు. అదే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలిపోయి రూ.100 కోట్లు నష్టం జరిగితే ఎన్‌డీఎస్ఏ రాదు, ఎవడు రాడు. అలానే అవినీతి, కమీషన్ల కక్కుర్తితో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కుప్పకూలిపోయి 8 మంది చనిపోయినా.. ప్రమాదం జరిగి 100 రోజులు గడుస్తున్నా ఇప్పటికీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, రేవంత్ రెడ్డి, కేంద్రంలో ఉండే ఒక్క మంత్రి ఒక్క మాట కూడా మాట్లాడరు. ఎవరూ బాధ్యత తీసుకునేవారు లేరు. అలాగే వట్టెం పంప్ హౌస్ మునిగిపోతే దాని గురించి మాట్లాడే వాళ్ళు లేరు, పెద్ద వాగు ప్రాజెక్ట్ రెండు సార్లు కొట్టుకు పోయినా అడిగేవాడు లేడు. కానీ కాళేశ్వరంలో 100 కాంపోనెంట్లు ఉంటే ఒక్క మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లలో ఒక దగ్గర పగుళ్లు వస్తే దాన్ని పట్టుకొని దున్నపోతు ఈనిందని కాంగ్రెస్ వాడు అంటే దాన్ని పట్టుకొని దుడ్డెని కట్టేయమని బీజేపీ వాళ్లు రెండు రోజుల్లో ఎన్‌డీఎస్ఏ రిపోర్టును వారి పార్టీ ఆఫీసులో తయారు చేశారు ప్రజలను భ్రమింపచేసే ప్రయత్నం చేశారు. దానికి తిరుగులేని విధంగా ఎల్ అండ్ టీ సంస్థ ఎన్‌డీఎస్ఏ నివేదికను తిరస్కరిస్తున్నామని స్పష్టం చెప్పింది. అది చెత్తబుట్టలో పడేయడానికి తప్ప ఎందుకు పనికిరాదని చెప్పారు. మేడిగడ్డ బ్యారేజీని కట్టిన సంస్థ పనికిరానిదైతే కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని అదే సంస్థతో ఎందుకు కట్టించావని రేవంత్ రెడ్డిని అడుగుతున్నా. కాంగ్రెస్ కార్యాలయాన్ని కూడా తెలంగాణ నుంచి పోయిన మూటలతో కట్టారని అందరికీ తెలుసు. వాస్తవాలు తెలియజెప్పడానికి, కాంగ్రెస్, బీజేపీలు కుమ్మకై÷–క నీళ్లిచ్చిన కేసీఆర్ మీద, నీళ్లిచ్చి కన్నీళ్లు తుడిచిన కేసీఆర్ ప్రభుత్వంపైన అభాండాలు వేసే ప్రయత్నం చేస్తున్నారు. కమిషన్ పేరుతో నాటకాలు ఆడుతున్న విషయంలో వాస్తవాలను బట్టబయలు చేయడానికే హరీశ్ రావును తానే కోరాను. ఈ పరంపరలో ఇది మొదటి మీటింగ్. డాలస్, లండన్‌లో చాలామంది ఎన్ఆర్ఐలు తమకు కూడా వివరాలు చెప్పాలని, మేము కూడా సోషల్ మీడియాలో చెప్తామన్నారు. ఈ విషయంలో ఒకడేమో బట్టకాల్చి మీదేస్తుంటే.. మరొకడేమో తానా అంటే తందానా అంటున్నడు. కాంగ్రెస్, బీజేపీ ఇద్దరు కలిసి తెలంగాణ బొండిగ పిసికే ప్రయత్నం చేస్తున్నరు. తెలంగాణ ముఖ్యమంత్రిగా కేసీఆర్ చేసిన పనిని కావాలని అపవాదులు వచ్చేవిధంగా అనుమానాలు కలిగేలా ప్రచారం చేస్తున్నరు, వాస్తవాలు చెప్పాలని కోరారు. జిల్లాల్లో కూడా ఇలాంటి మీటింగ్‌లు ఏర్పాటు చేస్తాం. ఇది మొదటి ప్రయత్నం కాదు. ఇప్పటికే మేడిగడ్డం పోయాం. దానిని వెంటనే రిపేర్ చేయాలని, నీళ్లిచ్చే అవకాశం ఉన్నా ఇవ్వడం లేదని ఎన్‌డీఎస్ఏ యాక్ట్ కూడా చూపెట్టాం. ఓనరే రిపేర్ చేయాలని అందులో ఉంది. ప్రభుత్వం దానిని ఇప్పటికీ పట్టించుకోవడం లేదు. రైతుల పొలాలను ఎండబెడుతున్నది. ఈ విషయంలో ప్రభుత్వం తన వైఖరిని చెప్పాలి. గోదావరి జలాల విషయంలో ఏపీ అనుమతుల్లేకుండా కడుతున్న ప్రాజెక్టు మీద ముఖ్యమంత్రి మాట్లాడడు, బీజేపీ కేంద్ర మంత్రులు మాట్లాడరు, కాంగ్రెస్ బీజేపీ వాళ్లు నోరు తెరవరు. అందుకే గోదావరి, కృష్ణా జలాల విషయంలో రాష్ట్ర రైతాంగానికి, రైతాంగ ప్రయోజనాలకు ఏనాటికైనా కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్షని కేటీఆర్ అన్నారు.

# రాజకీయ లబ్ది కోసం కాంగ్రెస్ విషప్రచారం

(మొదటి పేజీ తరువాయి)

కాళేశ్వరం లేకుండా పంటలు పండాయని కాంగ్రెస్ చెబుతోంది. ఈ ప్రాజెక్టు వల్లనే యాసంగిలోనూ పంటలు పండాయి. ఈ ప్రాజెక్టుకు 3 వనరుల ద్వారా నీటి లభ్యత ఉంది. ఆ నీటితో వేలాది చెరువులు నింపొచ్చు. మేడిగడ్డ నుంచి మల్లన్న సాగర్ వరకు నిర్మించినవన్నీ వాడకంలోనే ఉన్నాయి. కాళేశ్వరం కింద కాలువ ద్వారానే 90 వేల ఎకరాలకు నీరు అందించొచ్చని అన్నారు. రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణకు గోదావరి జలాల్లో 940 టీఎంసీలు కేటాయించారు. తెలంగాణ గోదావరి జలాలను ఏనాడూ 400 టీఎంసీలకు మించి వాడుకోలేదు. ప్రాణహితచేవెళ్ల ప్రాజెక్టుకు కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగేళ్లలో అనుమతులు కూడా సాధించలేదు. ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రారంభించకుండానే కాలువల తవ్వకం పనులు చేపట్టారు. 2007లో ప్రాణహితచేవెళ్ల ప్రాజెక్టు వ్యయాన్ని రూ.17 వేల కోట్లుగా చెప్పారు. ప్రాజెక్టు ప్రారంభించకముందే 2011నాటికి అంచనా వ్యయాన్ని రూ.40 వేల కోట్లకు పెంచారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు ద్వారా కేవలం 11 టీఎంసీల నీటి మాత్రమే నిల్వ చేసే అవకాశం ఉండేది. కానీ, కేసీఆర్ ముందుచూపుతో కాళేశ్వరం ద్వారా 141 టీఎంసీల నీరు నిల్వ ఉండేలా 16 రిజర్వాయర్ల నిర్మాణం జరిగింది.

మేడిగడ్డ, అన్నరం, సుందిళ్ల, మేడారం, మల్కపేట, అనంతగిరి, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్, బస్వాపూర్, గంధమల్ల, కొండం చెరువు, భూంపల్లి, మోతె, ధర్మారావుపేట, కాటేవాడి, ముద్దోజివాడి, తిమ్మక్కపల్లి రిజర్వాయర్లలో 141 నీటి నిల్వ సామర్థం ఉంది. ఒక్క మల్లన్న సాగర్ లోనే 50 టీఎంసీల నీటి నిల్వ ఉంటుంది. ఎస్సారెస్పీకి నీళ్లు రానప్పుడు, కడెం నిండకుండా ఎల్లంపల్లికి కూడా నీళ్లు రానపుడు, మేడిగడ్డలో నీళ్లుంటాయి. ఎక్కడా నీళ్లు లేనపుడు కూడా నీళ్లు లభ్యమయ్యే పాయింట్ మేడిగడ్డ. వర్షాలు బాగా కురిసినపుడు ఎస్సారెస్పీ నుంచి మిడ్ మానేరుకు నీళ్లు తెచ్చుకున్నట్లు వివరించారు. మిడ్ మానేర్ లో పంప్ చేసి నుంచి అన్నపూర్ణ, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్ వరకు నీళ్లు తెచ్చుకున్నం. కాళేశ్వరంలో అంతర్భాగమైన వీటి అంతటా లక్షల ఎకరాల్లో పంటలు పండినయి. కాళేశ్వరం ప్రాజెక్టులో కట్టిన మోటార్లతోనే అన్నపూర్ణకు నీళ్లొచ్చినయి. అన్నపూర్ణలో పెట్టిన మోటార్లతో రంగనాయక సాగర్‌కు నీళ్లొచ్చినయి. రంగనాయక సాగర్ మోటార్లతో మిడ్ మానేర్‌కు నీళ్లొచ్చినయి. మిడ్ మానేర్ మోటార్లతో మల్లన్నసాగర్‌కు, అక్కడి మోటార్లతో కొండ పోచమ్మ సాగర్‌కు నీళ్లొచ్చినయి. ఇదంతా కాళేశ్వరంలో భాగంగానే.. వ్యవస్థ అంతా పనిచేయడం వల్లనే లక్షల ఎకరాల్లో పంట పండింది. కాళేశ్వరం కింద ఒక్క ఎకరా పారలేదు అంటడు సీఎం రేవంత్ రెడ్డి. ఇక ఉత్తమ్ కుమార్ రెడ్డి అయితే, 50 వేల ఎకరాలు మాత్రమే సాగయింది అంటడు. ఇంకో కాంగ్రెస్ నాయకుడేమో లక్ష ఎకరాలే పారింది అంటడు. ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు, ఒక్కో నాయకుడు ఒక్కో లెక్క చెబుతడు. కాళేశ్వరం నీళ్లతో ఇప్పటి వరకు నేరుగా 98,570 ఎకరాల కొత్త ఆయకట్టుకు నీరందింది. కాళేశ్వరం ప్రాజెక్టు కాల్వల ద్వారా నింపిన 456 మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల ద్వారా 39,146 ఎకరాల కొత్త ఆయకట్టుకు నీరందింది. కాళేశ్వరం ప్రాజెక్టు నీటితో ఎస్సారెస్పీ స్టేజీ 1, ఎస్సారెస్పీ స్టేజీ 2 మరియు నిజాంసాగర్ నీటితో నింపిన 2143 మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల ద్వారా 1 లక్షా 67 వేల కొత్త ఆయకట్టు సాగయింది. ఎస్సారెస్పీ స్టేజీ 1, ఎస్సారెస్పీ స్టేజీ 2, నిజాంసాగర్ ప్రాజెక్టులకు కాళేశ్వరం నీరందించి 17 లక్షల 8 వేల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించడం జరిగింది. కాళేశ్వరం నీళ్లు కూడెల్లి వాగు, హల్దీ వాగుల ద్వారా 66 చెక్ డ్యాములతో మరో 20 వేల 576 ఎకరాలకు సాగునీరందిందని హరీశ్‌రావు అన్నారు.

# బనకచర్లపై కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు

(మొదటి పేజీ తరువాయి)

కోరుతున్నాను.. ఎందుకు బనకచర్ల ప్రాజెక్టును నిలిపి వేయాలనే దానిపై పూర్తి వివరాలతో జల వనరుల శాఖను కలవాలని కోరారు. బనకచర్ల ప్రాజెక్టు వలన తెలంగాణకి ఏ విధంగా నష్టం జరుగు తోందో డీటెయిల్డ్‌గా లేఖ రాయాలని తెలంగాణ ప్రభుత్వానికి సూచ నలు చేశారు.

అయితే, గత వారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రానికి డీపీఆర్ ఇచ్చిందని అన్నారు. కేంద్రం ఇంకా ఆ రిపోర్ట్ పరిశీలిం చలేదు. బనకచర్ల ప్రాజెక్ట్ రిపోర్ట్ చదవలేదు.. అధ్యయనం చేసిన తరువాత నిర్ణయం తీసుకుంటుంది. కేంద్ర ప్రభుత్వం నిష్పక్ష పాతంగా వ్యవహరిస్తోందని కిషన్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు ఎలిజిబిలిటీ వచ్చింది అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. త్వరలో అధ్యక్షుడి ఎన్నిక ఉంటుంది..

నేను మరోసారి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉండను.. సేవ్ తెలంగాణ నినాదంతో బీజేపీ ముందుకు వెళ్తుంది. తెలంగాణలో అధికారమే లక్ష్యంగా ముందుకెళ్తాం అన్నారు. బీజేపీ నేతగా ఈటల రాజేందర్ ను కాళేశ్వరం కమిషన్ ముందుకు వెళ్లలేదు..

గత ఆర్థిక మంత్రిగా ఈటల విచారణకు వెళ్లారు. బీజేపీ స్టాండ్ చెప్పాలని కమిషన్ అడగలేదు.. ఆర్థిక మంత్రిగా ఏం జరిగిందో ఈటల కమిషన్ ముందు వివరించారు.. ఇక, తుమ్మల నాగేశ్వర్ రావు ఆల్ పార్టీ మంత్రి.. బీఆర్ఎస్, టీడీపీ, కాంగ్రెస్ పార్టీలలో మంత్రిగా పని చేశారని కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు. దేశంలో గత 11 ఏళ్లుగా సుపరిపాలన సాగుతోందని, అందుకే యావత్ ప్రపంచం భారత్ వైపు చూస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ప్రధాని మోదీ చేపట్టిన కార్యక్రమాలను సామాజిక మాధ్య మాల ద్వారా వివరించాలని, వ్యతిరేక ప్రచారాలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని భాజపా శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలంగాణకు కేంద్రం అన్ని రంగాల్లో నిధులిచ్చిందని తెలిపారు.

ఉగ్రవాదుల చేతుల్లో వందలమంది చనిపోతే గతంలో కాంగ్రెస్ స్పందించలేదు. ఉగ్రవాదులు పర్యాటకులను చంపితే 'ఆపరేషన్ సిందూర్' పేరుతో దాడులు చేశాం. తెలంగాణ రాష్ట్రాన్ని రక్షించే పార్టీ భాజపా. కాంగ్రెస్, భారాసలు ప్రజలకిచ్చిన హామీలను మరిచిపోయాయని కిషన్ రెడ్డి విమర్శించారు.

# నేటి నుంచి రెండ్రోజులు పాటు చేప మందు పంపిణీ

### నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఏర్పాట్లు

**హైదరాబాద్,జూన్7(వార్త వేదిక సూర్య):** బత్తిన సోదరుల ఆధ్వర్యంలో నేటి నుంచి చేప మందును పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. మృగశిరకార్తె సందర్భంగా ఈ కర్యక్రమం ఏటా కొనసాగుతోంది.

ఇందులో భాగంగా ఆదివారం, సోమవారం రెండురోజుల పాటు ఈ మందును పంపిణీ చేసేందుకు భారీగా ఏర్పాట్లు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఉదయం తొమ్మిది గంటల నుంచి చేప ప్రసాదాన్ని పంపిణీ చేసేందుకు 32 కౌంటర్లను ఏర్పాటు చేశారు. మృగశిర కార్తె సందర్భంగా ఉబ్బసం వ్యాధిగ్రస్తుల కోసం ప్రతి యేటా బత్తిని కుటుంబం ఆధ్వర్యంలో నిర్వహించే చేప మందు పంపిణీ కార్యక్రమాన్ని ఈ నెల 8, 9 తేదీల్లో రెండు రోజుల పాటు నిర్వహించేందుకు జిహెచ్ఎంసి, మత్యశాఖ, ఆర్ అండ్ బి, వాటర్ వర్క్, విద్యుత్, పోలీస్, ట్రాఫిక్, రెవెన్యూ తదితర శాఖ ల అధికారులు సమన్వయంతో చేప మందు కోసం వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు పూర్తిచేశారు.

చేపమందు కోసం వివిధ రాష్ట్రాల నుంచి తరలివచ్చే అస్తమా రోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. చేప మందు కోసం లక్షలాది గా తరలివచ్చే అవకాశం ఉన్నందున లా అండ్ ఆర్డర్ పోలీసులు ముందు జాగ్రత్త చర్యగా కట్టుదిట్టమైన భద్రతా



చర్యలు చేపట్టారు. చేప మందు పంపిణీ కోసం లక్షన్నర చేప పిల్లలను అందుబాటులో ఉంచనున్నట్లు మత్యశాఖ అధికారులు పేర్కొన్నారు.అయితే, ఐదు లక్షల మంది చేపమందు చేసుకునేందుకు రావచ్చని, ఇందుకోసం అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు బత్తిన సోదరులు,అధికారవర్గాలు పేర్కొంటున్నారు. వందలాది మంది ఉత్తర భారతీయులు చేప మందు కోసం 2 రోజుల ముందుగానే ఎగ్జిబిషన్ గ్రౌండ్‌కు చేరుకుని, చేపమందు కోసం ఏర్పాటు చేసిన షెడ్లలో సేద తీరుతున్నారు. దీంతో వివిధ స్వచ్ఛంధ సంస్థలు ఇతర రాష్ట్రాల నుండి చేప మందు కోసం ఎగ్జిబిషన్ గ్రౌండ్‌కు తరలివచ్చిన అస్తమా రోగులు, వారి సహాయకులకు భోజన సదుపాయం కల్పిస్తున్నాయి. మొత్తం 32 కౌంటర్ల ద్వారా చేపమందు పంపిణీకి సన్నాహాలు చేస్తుండగా, మహిళలు, పురుషులకు వేర్వేరుగా క్యూ లైన్‌లు ఏర్పాటు చేసి, వృద్దులు, వికలాంగులు, చిన్నారులతో పాటు విఐపిలకు ప్రత్యేక కౌంటర్ల ద్వారా చేపమందు పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నారు. చేపమందు పంపిణీ సందర్భంగా ప్రజల సౌకర్యార్థం మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేయడంతో పాటు పారిశుద్ధ నిర్వహణ కోసం 3 షిఫ్టుల్లో 300 మంది పారిశుద్ధ సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు.

ప్రతి షిఫ్టుకు 100 మంది పారిశుద్ధ సిబ్బందితో నిర్వహణ ఏర్పాట్లను పర్యవేక్షించనుండగా, జలమండలి అ ధికారులు లక్షలాది మంచినీటి ప్యాకెట్ల పంపిణీ కోసం ఏర్పాట్లు చేశారు. అన్ని ప్రధాన ప్రాంతాల నుండి ప్రత్యేక బస్సులను నడిపేందుకు ఆర్టీసీ అధికారులు చర్యలు చేపట్టారు.






## భార్యాభర్తల గొడవలో జోక్యం: మహిళపై కత్తితో దాడి

### హత్యాయత్నం కేసు నమోదు



**మైలర్‌దేవ్‌పల్లి, 07 జూన్ (వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మధుబన్ కాలనీలో శుక్రవారం సాయంత్రం ఒక దారుణ ఘటన చోటుచేసుకుంది. జుబేదా బేగం అనే మహిళ, ఘర్షణ పడుతున్న భార్యాభర్తలకు సర్దిచెప్పేందుకు వెళ్ళగా, సలీం అనే వ్యక్తి ఆమెపై కత్తితో దాడి చేశాడు. "మాకే నీతులు చెబుతావా?" అంటూ కోపోద్రిక్తుడైన సలీం, జుబేదాను కత్తితో పొడిచి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ దాడిలో జుబేదాకు తీవ్ర రక్తస్రావమై అపస్మారక స్థితిలోకి వెళ్ళింది. స్థానికులు ఆమెను వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై శనివారం ఏసీపీ శ్రీనివాస్ వివరాలు వెల్లడించారు. భార్యాభర్తల గొడవలో జుబేదా జోక్యం చేసుకోవడంతో సలీం కోపంతో ఈ దాడికి పాల్పడ్డాడని తెలిపారు. నిందితుడు సలీంపై హత్యాయత్నం కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఏసీపీ శ్రీనివాస్ పేర్కొన్నారు.

## మైనార్టీ సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన సీఐ వెంకటేశ్వర్లు

**మహేశ్వరం, 07 జూన్ (వార్త వేదిక సూర్య):** మహేశ్వరం మండలం కేంద్రంలోని అత్యంత భక్తి శ్రద్ధలతో ఆనందోత్సాహాల నడుమ ఈ పండుగ జరుపుకొని ముస్లిం సోదర, సోదరీమణులందరికీ బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలుపుకున్నారు అలాగే ముస్లిం మత గురువుకు శాలువాతో సన్మానం చేశారు, ఈ కార్యక్రమంలో మహేశ్వరం సిఐ వెంకటేశ్వర్లు. ఎస్సై ప్రసాద్. ఎక్స్ వక్స్ బోర్డు చైర్మన్ ఎంఏ సమీర్. ఇమ్మమ్ సహాబ్, సయ్యద్



అహ్మద్ అలీ. ఎం ఏ ఫరీద్. షేక్ అజాం. మోసిన్ ఖాన్. ఆదిల్ షేక్ అహ్మద్. ముస్తాక్ క్వాద్రితో కలిసి మహేశ్వరం ఈద్గాలో ముస్లిం మత గురువులు ముస్లిం నాయకులు మహేశ్వరం సిఐ వెంకటేశ్వర్లను సన్మానం చేశారు,

## పలు అభివృద్ధి పనులను పరిశీలించిన డివిజన్ అధ్యక్షులు జితూగుప్తా, ప్రశాంత్ జైన్

**సికింద్రాబాద్, 07 జూన్ (వార్త వేదిక సూర్య):** మోండా మార్కెట్ డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ ఆదేశాల మేరకు శనివారం మారుతి విధి ప్రాంతాల్లోని స్థానిక డివిజన్ అధ్యక్షులు జితూగుప్తా ప్రశాంత్ జైన్ పలువురు బిజెపి నేతలతో కలిసి పబ్లిక్ టాయిలెట్ నిర్మాణ పనులను



పరిశీలించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు జితూగుప్తా మాట్లాడుతూ... ప్రజలకి ఏవిధంగా ఇబ్బంది లేకుండా పనులను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా పనుల్లో నాణ్యతమైన విషయంలో రాజీపడకూడదాని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు ఉన్నారు.

## బంజారా భవన్ నిర్మాణ పనులను ప్రారంభం

### - కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

**ఎల్ బి నగర్, 07 జూన్ (వార్త వేదిక సూర్య):** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని బంజారా కాలనీలో దాదాపు 50 లక్షల వ్యయం తో నిర్మిస్తున్న బంజారా భవన్ అభివృద్ధి నిర్మాణ పనులను జననేత అభివృద్ధి ప్రదాత కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి కాలనీవాసులతో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంజారా కాలనీ అభివృద్ధి పనులకు ఎల్లవేళలా సహాయ



సహకారాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మల్కాజిగిరి పార్లమెంటు జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్, బిజెపి డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీను, జిల్లా ఎస్సి మోర్చా ప్రధాన కార్యదర్శి ప్రారంద మహేష్, బిజెపి సీనియర్ నాయకులు ఎర్రవెలి సత్యనారాయణ, నాయకులు రఘుపతి నాయక్, బాలు నాయక్, శ్రీకాంత్, నర్సింహా, భరత్ నాయక్, మోహన్ నాయక్, చిరంజీవి, కాలనీవాసులు బాలు, సంతు, గోవర్ధన్, అంజమ్మ, శంకర్ మరియు వివిధ పార్టీల నాయకులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# రైతన్న ఆసరా ఉద్యోగులకు భరోసా

### - కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి

**మహేశ్వరం, 07 జూన్ (వార్త వేదిక సూర్య):** పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత మంత్రి వర్గ నిర్ణయాలపై కిచ్చెన్న హర్షం,మహేశ్వరం నియోజకవర్గం ఫ్యూచర్ సిటి అను సంధానం చేసే రెండోదశ మెట్రో పనులు, రోడ్ల అభివృద్ధికి మంత్రివర్గ సమావేశం ఆమోదం తెలపటం సంతోషం అన్నారు రాష్ట్ర నేత, నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. మహేశ్వరం మహానగరంగా మార్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు వేల కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నారని కిచ్చెన్న గుర్తు చేశారు.

ఉద్యోగుల డిమాండ్లు, 2 డీఏలు ఇచ్చేందుకు ప్రభుత్వం ఆమోదం తెలపటం ఉద్యోగుల పట్ల తెలంగాణ కాంగ్రెస్ సర్కార్ కున్న నిబద్ధతకు నిదర్శనమని కెఎల్‌ఆర్, అన్నారు.ఒకేసారి రైతు భరోసా, పంట నష్టపరిహారం, 2 పంటలకు బోనస్ ప్రకటించడం రైతు ప్రభుత్వానికే చెల్లిందని.. నాటి నుంచి నేటి వరకు అన్నదాతలకు అండగా ఇందిరమ్మ నుంచి రేవంత్ రెడ్డి సర్కార్ ఉందని లక్ష్మారెడ్డి అన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు కేఎల్‌ఆర్. ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, ఉచిత బస్సు ప్రయాణం, సన్నబియ్యం పంపిణీ, రైతు రుణాలు మాఫీ, భరోసా, బోనస్, రూ. 500 గ్యాస్ సిలిండర్ ఇలా అనేక సంక్షేమ పథకాలు ప్రతీ ఇంటికి లబ్ధి చేకూర్చాయని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. అవే కాంగ్రెస్ మేజార్టీ తెస్తాయని ధీమా వ్యక్తం చేశారు.

కాళేశ్వరం మీద కక్ష సాధింపు లేదు. చట్టం తన పని తాను చేస్తుందని కిచ్చెన్నగారు అన్నారు. మొత్తంగా క్యాబినెట్ భేటీ నిర్ణయాలు రైతులకు, ఉద్యోగులకు, అభివృద్ధికి నిదర్శనంగా నిలిచాయని కేఎల్‌ఆర్, అన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత... దాన్ని కాపాడుకుంటే అది మనల్ని కాపాడుతుందని భవిష్యత్ తరాలకు సూచించారు.









# ప్రైవేట్ పాఠశాలకి ధీటుగా దూసుకుపోతున్న తుమ్మలూరు ప్రభుత్వ పాఠశాల

### బడిబాట కార్యక్రమంలో పాల్గొన మండలం విద్యాధికారి కస్నా నాయక్

### స్వచ్ఛంద సంస్థల తోడ్పాటుతో ఉత్తమ పాఠశాలగా రూపుదిద్దుకుంటున్న తుమ్మలూరు పాఠశాల

**మహేశ్వరం, 07 జూన్ (వార్త వేదిక సూర్య):** మహేశ్వరం మండలం తుమ్మలూరు గ్రామంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా ఈరోజు పాఠశాలలో విద్యార్థుల తల్లితండ్రులతో నిర్వహించిన గ్రామసభలో మండల విద్యాధికారి కస్నా నాయక్, పాల్గొనటం జరిగింది. ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యని తెలుపుతూ, మంచి నాణ్యమైన విద్యనందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలకి విద్యార్థుల పంపించేలా అవగాహనా తీసుకొస్తూ ఈరోజు బడిబాట కార్యక్రమం చెపట్టడం జరిగిందన్నారు.మండల విద్యాధికారి ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థుల తల్లితండ్రులతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యతని వివరిస్తు, తుమ్మలూరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉన్న సదుపాయాలని, ఇక్కడ అందిస్తున్న నాణ్యమైన విద్య గురించి వివరించటం జరిగింది.గ్రామంలోని విద్యార్థుల తల్లితండ్రులు, గ్రామ యువత ప్రతి ఒక్కరు ప్రత్యేక చొరవ తీసుకొని గ్రామంలోని ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలోనే చేరే విదంగా కృషి చేయాలన్నారు.మహేశ్వరం మండలంలోనే తుమ్మలూరు ప్రభుత్వ పాఠశాలకి ప్రత్యేక గుర్తింపు ఉందని, అలాగే పాఠశాలకి అవసరమైన అన్ని సదుపాయాలని విద్యాశాఖ ద్వారా కల్పిస్తామని, పాఠశాలకి విద్యార్థుల సంఖ్యకి అనుగుణంగా రావాల్సిన మరికొంతమంది ఉపాధ్యాయులని డిఈఓతో మాట్లాడి తుమ్మలూరు ప్రభుత్వ పాఠశాలకి కేటాయించేలా కృషి చేస్తానని ఎంఈఓ కస్నా నాయక్, హామీ ఇచ్చారన్నారు.

పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తూ, గ్రామంలోని విద్యార్థులకి మంచి నాణ్యమైన అందిచటానికి తమ వంతు సహకారం అందిస్తున్న పూర్వ విద్యార్థులు కటికల.యాదగిరి,మహబూబ్‌ని మండల విద్యాధికారి ప్రత్యేకంగా అభినందించారు.

తుమ్మలూరు ప్రభుత్వ పాఠశాలలో ఉన్న ప్రత్యేక సదుపాయాలు:

విద్యార్థులకి మంచి నాణ్యమైన విద్యని అందించటానికి ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలతో పాటు వివిధ స్వచ్చంద సంస్థలు ముందుకు వచ్చి సహకారం అందిస్తుండటంతో ఈ సదుపాయాలని ఏర్పాటు చేసుకుంటున్నామన్నారు.

విద్యార్థులకి త్వరగా అర్థం అయ్యేలా డిజిటల్ లైబ్రరీ ని ఏర్పాట, విద్యార్థులకి డిజిటల్ టాబ్స్ ద్వారా ప్రత్యేక విద్య బోధన,

పాఠశాలలో ప్రాంగణంలో విద్యార్థులకి ప్రత్యేకమైన స్పోర్ట్స్ మెటీరియల్‌ని ఏర్పాటు,కంప్యూటర్, సైన్స్ ల్యాబ్ ద్వారా ప్రత్యేక శిక్షణ తరగతుల నిర్వహణ, ప్రతి విద్యార్థి పైన ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, ఏ ఐ టెక్నాలజీతో విద్యాబోధన చెయటం, 500 లీటర్ కెపాసిటీ కలిగిన ప్రత్యేకమైన ప్యూరిఫైర్ వాటర్ ఫిల్టర్ ని ఏర్పాటు,

స్కూల్ ప్రాగణం అంత విద్యార్థుల కోసం మంచి ఆహ్లాదం కలిగించేలా పెయింటింగ్స్ వెహించటం జరిగింది,ఉన్నత పాఠశాలలో అన్ని తరగతులకి డిజిటల్ స్క్రీన్ ద్వారా విద్యాబోధనఇలా అనేక రకాల సదుపాయాలతో ప్రయివేట్ పాఠశాలకి దీటుగా ప్రభుత్వ పాఠశాలని తయారు, చేసుకుంటున్నామన్నారు.

కాబట్టి తుమ్మలూరు గ్రామంలోని విద్యార్థులందరిని తమ గ్రామములోని ప్రభుత్వం పాఠశాలలోనే చేర్పించాలని మండల విద్యాధికారి మరియు పాఠశాల ఉపాధ్యాయులు కోరారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రమౌళి , ఇతర ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు యాదగిరి, మహబూబ్ విద్యార్థులు తల్లితండ్రులు పాల్గొన్నారు.

# మైలర్‌దేవ్‌పల్లి డివిజన్-2లో బీజేపీ ముఖ్య నాయకుల సమావేశం

**మైలర్‌దేవ్‌పల్లి, 07 జూన్ (వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మైలార్దెవరపల్లి డివిజన్-2లో శనివారం బీజేపీ ముఖ్య నాయకుల సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి డివిజన్ అధ్యక్షుడు సూరెడ్డి వినయ్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు డి. లక్ష్మి నారాయణ హాజరై మాట్లాడాతూ డివిజన్ ఎరుపడిన తర్వాత ఇది మొదటి సమావేశమని పేర్కొంటూ, త్వరలోనే పూర్తి స్థాయిలో డివిజన్ కమిటీని ఏర్పాటు చేయాలని, అలాగే వివిధ మోర్చాల కమిటీలను కూడా నియమించాలని సూచించారు. సమావేశంలో పార్టీ బలోపేతం, విభాగాల స్థాయిలో కమిటీల నిర్మాణం, బూత్ స్థాయిలో కార్యకర్తల చొరవ పెంచే అంశాలపై చర్చించారు. రాబోయే రోజుల్లో బీజేపీ కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా కొనసాగించాలని నాయకులు సంకల్పించారు. ఈ సమావేశంలో అసెంబ్లీ కన్వీనర్ కె. మల్లేష్ యాదవ్, పార్లమెంట్ కన్వీనర్ మరియు ఎస్సీ మోర్చా అధ్యక్షుడు జోగు రవి, ఓబీసీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ అడికే రాజు, వై. నర్సు రెడ్డి, అడికే మహేందర్, వల్లూరి శ్రీనివాస్, జే.ఎం. శ్రీను, గూడూరి అంజి, గొడుగు కొండల, బల్ల శ్రీను యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




# బడిబాటను సక్సెస్ చేయాలి : కెఎల్‌ఆర్

### ఇవాళ్టి నుంచి 19 వరకు ప్రొ.జయశంకర్ బడిబాట : సర్కారీ స్కూళ్లపై విశ్వాసం పెంచేందుకు కసరత్తు

**మహేశ్వరం, 07 జూన్ (వార్త వేదిక సూర్య):** ప్రభుత్వ బడి విద్యార్థులకు ఇప్పటికే నైపుణ్య శిక్షణ ఇస్తున్న లీడ్ ఇండియాఇవాళ్టి నుంచి ఈనెల 19వరకు సర్కార్ బడులపై విశ్వాసం పెంచేలా తెలంగాణ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి, చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ప్రభుత్వ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను భాగస్వామ్యం చేస్తూ.అడ్మిషన్ల ప్రక్రియను పెంచేలా బడిబాట పట్టాలని లీడ్ ఇండియా అండ్ కేఎల్‌ఆర్ ట్రస్ట్ అధినేత కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, సూచించారు. గ్రామాల్లో బడిఈడు పిల్లలను గుర్తించి అంగన్వాడీ, ప్రభుత్వ స్కూళ్లల్లో చేర్పించాలని టీచర్లకు కేఎల్‌ఆర్, సూచించారు.

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాలను స్థానిక ప్రజాప్రతినిధులు, ఇందిరమ్మ కమిటీలు, కాంగ్రెస్ శ్రేణులు పిల్లల తల్లిదండ్రులకు తెలపాలన్నారు. విద్యార్థులకు ఉచితంగా అందిస్తున్న పాఠ్య, నోటు పుస్తకాలు, యూనిఫామ్స్, మధ్యాహ్న భోజనం, క్వాలిఫైడ్ టీచర్ల గురించి వివరించాలని మాజీ లెక్చరర్ లక్ష్మారెడ్డి, అన్నారు. కేఎల్‌ఆర్,ట్రస్ట్ ద్వారా లీడ్ ఇండియా ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకులాల్లో నైపుణ్య శిక్షణను అందిస్తూ... దశాబ్దాలుగా లక్షలాది మంది విద్యార్థులను తీర్చిదిద్దారు.

ప్రైవేటు బడులకు ధీటుగా పోస్టర్లు అంటించటం, వినూత్న కార్యక్రమాలు నిర్వహించాలని అందుకు అయ్యే ఖర్చును కెఎల్‌ఆర్, ట్రస్ట్ అందిస్తుందన్నారు. త్వరలో ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల ద్వారా డిజిటల్



తరగతి గదులు, అభ్యసనం చేయించే కార్యక్రమం ఉందన్నారు కిచ్చెన్నగారు. విద్యార్థుల్లో సామర్థ్యం పెంచేలా క్రీడలు, క్విజ్ పోటీలు, మొక్కలు నాటడం నేర్పించాలని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి,సూచించారు.

# దుర్గనగర్ ప్రభుత్వ పాఠశాలలో బడిబాట కార్యక్రమం

### - కొత్తగా 10 మంది విద్యార్థుల చేరిక

**మైలర్‌దేవ్‌పల్లి, 07 జూన్ (వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లోని దుర్గనగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం "బడిబాట" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వీధివారీగా చేపట్టి, స్థానిక ప్రజల్లో అవగాహన పెంపొందిస్తూ విద్యార్థుల నమోదు ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్బంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం మెరుగైన విద్య కోసం పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేస్తోందని తెలిపారు. ప్రస్తుతం 50 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలకు ప్రభుత్వం 5 కంప్యూటర్లను ఏర్పాటు చేస్తుంది అన్నారు. అంతేకాదు, అక్షయపాత్ర ద్వారా పౌష్టిక ఆహారం అందించబడుతుందని పేర్కొన్నారు. ఈ బడిబాట కార్యక్రమ ఫలితంగా కొత్తగా 10 మంది విద్యార్థులను పాఠశాలలో చేర్చుకున్నామని ఉపాధ్యాయులు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా నాణ్యత





మెరుగుపడుతుండటంతో తల్లిదండ్రులు ఆసక్తి చూపుతున్నారని వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మోదీ 11 ఏళ్ల పాలన, బిజెపి ఆధ్వర్యంలో కార్యాశాల

**రామన్నపేట, జూన్ 07( వార్తా వేదిక సూర్య):** రామన్నపేటలో బిజెపి మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి అధ్యక్షత నరేంద్ర మోడీ గారి 11 ఏళ్ల పాలనని గుర్తు చేస్తూ శనివారం రామన్నపేట మండల కార్యశాల నిర్వహించడం జరిగింది. ఈ కార్యశాలకి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మండల వెంకన్న విచ్చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ భారతదేశాన్ని అవినీతి రహిత దేశంగా పరిపాలిస్తూ, తన ప్రభుత్వంలో చిన్న మచ్చ లేకుండా ప్రజలకి మంచి పాలనని అందిస్తూ, నరేంద్ర మోడీ భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, అలాగే ఈరోజు చూసుకున్నట్లయితే గ్రామపంచాయతీలో గాని భారతదేశంలో ఎక్కడ చూసిన ప్రతి పేద ప్రజలకు ప్రతి గడపగడపకు అభివృద్ధి పలాలు అందజేస్తున్న ఏకైక ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రభుత్వం అని అన్నారు. భారతదేశం విశ్వ గురువుగా ఎదుగుతుంది. అలాగే నాలుగో ఆర్థిక వ్యవస్థగా భారతదేశాన్ని తీర్చి దిద్దిన ఘనత కూడా నరేంద్ర మోడీ కి చెందుతుంది అని మనం ప్రపంచ దేశాల నుంచి దిగుమతి చేసుకోవడం నుంచి ఎగుమతి చేసే విధంగా భారతదేశాన్ని తయారు చేసినటువంటి ఘనత నరేంద్ర మోడీ కే చెందుతుంది. ప్రపంచ దేశాలు మొత్తం భారత్ వైపు చూస్తున్నాయి




అంటే మనం సాధించిన అభివృద్ధి దీనికి కారణం అతి త్వరలో భారత్ విశ్వ గురువుగా అవతరించబోతుంది అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఇంచార్జ్ నకిరేకంటి మొగులయ్య, జిల్లా కార్యదర్శి తాటిపాముల శివకృష్ణ గౌడ్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య, మండల ప్రధాన కార్యదర్శులు జంగిల్ సత్యనారాయణ, బెజ్జంకి శివకుమార్, మండల ఉపాధ్యక్షులు కంభంపాటి శివరంజని, బట్టే రమేష్, కార్యదర్శులు గన్నెబోయిన మధు, బత్క నరేష్, బిజెపి సీనియర్ నాయకులు మద్దెలపూరి ఐలయ్య, గోపగోని అశోక్ గౌడ్, బెల్లి లింగస్వామి, రాములు, భైరబోయిన రమేష్, శక్తి కేంద్ర ఇన్చార్జీలు జల్ల లక్ష్మీనారాయణ,మచ్చ మహేష్, బత్తుల మల్లేష్, పండుగ అశోక్ ,ఏనూతుల సురేష్ బూతు అధ్యక్షులు బోయపల్లి ప్రవీణ్ ,కైరం కొండ సంతోష్, పుట్ట బత్తుల వెంకటేష్ ,బండమీది సుధాకర్, నరేష్ ,తిరుపాల అశోక్ ,ఐలాపురం అశోక్, నల్లబోతు మధు ,మల్లేశం, శ్రీనివాస్, శివ గౌడ్ ,అశోక్, గణేష్ ,నరేష్, వెండి సత్యనారాయణ ,వెంకటేష్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలు పంపిణీ

**భూదాన్ పోచంపల్లి,జూన్ 07( వార్తా వేదిక సూర్య):** అరులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలు పంపిణీ చేయడం జరుగుతుందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలోని సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ లో మున్సిపల్ లో 203 , మండలంలో 475 మందికి ( మొత్తం 678 మంది) లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన

ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల అందిస్తుందని ప్రతి పేదవాడికి ఇల్లు ఇవ్వాలని సంకల్పంతో ప్రభుత్వం ముందుకు పోతుందని అన్నారు. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇల్లు ప్రభుత్వ నిబంధన మేరకు నిర్మించుకుంటే దశలవారీగా డబ్బులు ఖాతాలో జమ చేస్తామని అన్నారు.

భువనగిరి నియోజకవర్గంలో నూతన రేషన్ కార్డులు 3,200 మందికి కొత్తగా పేర్లు యాడ్ చేసిన వారికి అర్హులందరికీ రేషన్

కార్యక్రమంలో జిల్లా నాయకులు కళ్లెం రాఘవరెడ్డి , తడక వెంకటేష్, సామ మధుసూదన్ రెడ్డి, మర్రి నర్సింహారెడ్డి , కరుణాకర్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి , పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భారత లవ కుమార్ , మార్కెట్ డైరెక్టర్ సుర్వి వెంకటేష్, లాలయ్య, దానయ్య, నాయకులు బండారు ప్రకాష్ రెడ్డి , గుని గంటి వెంకటేష్, గు నిగంటి రమేష్ , కాసుల అంజయ్య, ఫకీరు మల్లారెడ్డి , ఫకీరు నర్సిరెడ్డి , చింతల శ్రీశైలం






మాట్లాడుతూ పేదల సొంతింటి కల నెర వేర్చేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ పథకం ప్రవేశపెట్టిందని అర్హులైన పేదలందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇళ్లను పారదర్శంగా అందజేస్తున్నామని తెలిపారు.

కార్డులు త్వరలో అందజేస్తామని తెలిపారు .


రాష్ట్ర ప్రభుత్వం అన్ని పథకాలు అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తుందని ప్రతి గ్రామంలో సంక్షేమ పథకాలు అమలుతో పండుగ వాతావరణం నెలకొంటుందని అన్నారు. ఈ

,మండల స్పెషల్ ఆఫీసర్ రమణి , మండల తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి, ఎంపీడీవో రాపర్తి భాస్కర్ గౌడ్,ఎం ఆర్ ఐ వెంకట్ రెడ్డి, మున్సిపల్ వార్డ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# సభను విజయవంతం చేసిన ప్రజలకు ధన్యవాదాలు గౌడ్

## ఓబీసీ మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య

**ఆత్మకూరు (ఎం), జూన్ 07( వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల ఓబీసీ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య గౌడ్ మాట్లాడుతూ.. ఆలేరు నియోజకవర్గం తిరుమాలపుర్‌లో జరిగిన భారీ బహిరంగ సభకు వచ్చిన జన సమూహానికి అలాగే విజవంతం చేసిన కార్యకర్తలకి, ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విజవంతమైన సభలో పోలీస్,రెవిన్యూ,వైద్య, ఆర్టీసీ,అన్ని పాలన యంత్రాంగంలు భాగస్వామ్యంలు అవ్వడం వారికి కృతజ్ఞతలు తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి వర్యులు ఎనుమల రేవంత్ రెడ్డి, మంత్రులు,మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో నియోజకవర్గనికి 1500 కోట్ల రూపాయల విలువగల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు,



తిరుపతి తరహాలో యాదగిరిగుట్ట ను అభివృద్ధి చేయడం,అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపనలు, 574.56 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న గంధమల్ల రిజర్వాయర్ పనులకు శంకుస్థాపన , 200 కోట్ల రూపాయలతో నిర్మించే యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి, యాదాద్రి భువనగిరి జిల్లాలో 183 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న నూతన ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన, యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో ఒకటో వార్డు నుండి 12వ వార్డు వరకు 25.5 50 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్లు, బిటి రోడ్లు, స్ట్రాం వాటర్ డ్రైనేజీ పనులకు పనులకు,7.50 కోట్ల రూపాయల వ్యయంతో కొలనుపాక లో చేపట్టనున్న హెచ్ ఎల్ బి నిర్మాణ పనులకు, 6 కోట్ల రూపాయల వ్యయంతో కల్వలలో చేపట్టే హెచ్ ఎల్ బి నిర్మాణ పనులకు, మోట కొండూరు మండల కేంద్రంలో 8.25 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న తహసిల్దార్, ఎంపీడీవో, పోలీస్టేషన్ భవనాల నిర్మాణానికి, యాదగిరిగుట్ట మండలం దాతర్ పల్లి గ్రామంలో 22.75 కోట్ల రూపాయల వ్యయం తో నిర్మించనున్న 20 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోదాం పనులకు, 21.14కోట్ల రూపాయల వ్యయంతో ఆలేరు నియోజక వర్గంలో సి ఆర్ ఆర్, ఎం ఆర్ ఆర్ పనులతో చేపట్టే బిటి రోడ్ల పనులకు,ఆలేరు మార్కెట్ యార్డులో 2.75 కోట్లు రూపాయల వ్యయంతో చేపట్టనున్న 2500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోదాం అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం నియోజకవర్గ ప్రజలు చేసుకున్న పుణ్యం అని, మూసీ ప్రక్షాళన,బీసీ రిజర్వేషన్లు 42 శాతం,మహిళలను కోటీశ్వరులుగా చేయడంలో భాగంగా ఉచిత కోట్ల బస్సు సౌకర్యం కల్పించడమే కాకుండా, 600 బస్సులను శు స్వయం సహాయక మహిళా సంఘాలకు ఇచ్చి వారు ఈ వ్యాపార రంగంలో రాణించే విధంగా చేశామని, అమ్మ క్యాంటీన్లు,పెట్రోల్ బంకులు,ఆదర్శ పాఠశాల పనులను, పాఠశాల యూనిఫామ్లు కుట్టే పనులను మహిళలకు అప్పజెప్పడం వంటి కార్యక్రమాలు వంటి గొప్ప విషయం అని ఈ ప్రజల ప్రభుత్వానికె సాధ్యం అని ఆయన అన్నారు.





# భక్తిశ్రద్ధలతో శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో మూడో రోజు ప్రత్యేక పూజలు

**మోత్కూరు, జూన్ 07( వార్తా వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో భక్తుల ఆరాధన, క్షేత్రంగా వెలిసిన శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో మూడోరోజు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు శనివారం నాడు ఘనంగా జరిగాయి.. ఈ సందర్భంగా ధ్వజ స్తంభం, నవగ్రహాలు, వీరభద్రుడు, పార్వతి కాలభైరవుడు, జంట నాగుల విగ్రహాలకు గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో జలాభిషేకం చేశారు. అనంతరం వేద పండితులు తంగిర్ల నరేందర్ శర్మ, వారణాసి సుబ్రహ్మణ్యం శర్మ, మహేష్ శర్మ, కారునంది హరిబాబు శర్మ, లక్ష్మణ్ మూర్తి శర్మ, రామలింగం ఆధ్వ ర్యంలో గణపతి హెూమం, సుబ్రహ్మణ్య స్వామి హెూమాలతో శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు గుండగోని రామచంద్రు



గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు బయ్యని రాజు, పట్టూరి అంజయ్య, బుర్ర కృష్ణ, ఉయ్యాల అంజయ్య, జాంజూరి బిక్షపతి, గుండు శ్రీను



నేత, మందుల సురేష్, కోల శ్రీను, వంగాల బాబు, బుర్ర యాదయ్య, కోల దినేష్, నర్సింహ్మారెడ్డి, అన్నెపు నర్సింహ్మా, పట్టూరి శివ, బైరు యాకస్వామి, గొడిశాల శ్రీను ,పాలోజు శేఖరా చారి తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూరులో ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు

**మోత్కూరు, జూన్ 07( వార్తా వేదిక సూర్య):** త్యాగానికి ప్రతీకగా, పవిత్రగా భావించే బక్రీద్ పండుగ మోత్కూరు పట్టణంలోని ముస్లిం సోదరులు అంత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. శనివారం నాడు తెల్లవారుజామున నుంచి మసీదులు, ఈద్గా మైదానాలు భక్తులతో సందడిగా కనిపించింది. ముస్లిం సోదరులు కొత్త బట్టలతో కుటుంబ సభ్యులతో కలిసి పెద్ద సంఖ్యలో భక్తులు ప్రత్యేక ప్రార్థనలు పాల్గొన్నారు. ఈద్గా మైదానాలలో శతాధిక సంఖ్యలో సోదరులు హాజరయ్యారు. అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామాలలో ఈద్గా వద్ద ఘనంగా జరిగాయి. బక్రీద్ పండుగ సందర్భంగా మసీదుల వద్ద ఏలాంటి సంఘటన చోటు చేసుకోకుండా ముస్లిం సోదరులతో పాటు పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ బక్రీద్ పండుగను పురస్కరించుకొని వివిధ సామాజిక ,రాజకీయ నాయకులు ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.








# బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**రామన్నపేట, జూన్ 07( వార్తా వేదిక సూర్య):** రామన్నపేట మండల కేంద్రంలో ముస్లిం సోదరులకు త్యాగానికి ప్రతీకగా ఘనంగా జరుపుకునే బక్రీద్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు ఎస్కే చాందు నివాసంలో తేనేటి విందు స్వీకరించి మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం ,మాజీ ఎంపీటీసీలు గొరిగే నరసింహ, ఎండి అమీర్ ,పట్టణ కార్యదర్శి జాడ సంతోష్ ,నాయకులు కోనూరు శ్రీనివాస్, వంగాల యాదయ్య, బొడ్డుపల్లి రాజు, ఎండి మోసబ్ ,ఎండి అంజాద్, సయ్యద్ రహన్, ఎండి ముజాహిద్ ఖాన్, ఎండి లతీఫ్, మథిన్ ,యాకూబ్, సోయల్ ,నరేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

**రామన్నపేట,జూన్ 07( వార్తా వేదిక సూర్య):** రామన్నపేట మండల కేంద్రంలో జేపీ ఫంక్షన్ హాల్‌లో శనివారం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బందెల రాములు బామ్మర్ది గాదె ప్రభాకర్ వివాహము జరగగా, అట్టి వివాహమునకు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు



తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, పట్టణ కార్యదర్శి జాడ సంతోష్, నాయకులు రామిని లక్ష్మణ్, లవణం రాము ,బొడ్డు అల్లయ్య ,గట్టు మల్లేశం ,గాదె యాదయ్య వంగాల యాదయ్య, బొడ్డు నరసింహ తదితరులు పాల్గొనడం జరిగింది.

# బీర్ల ఐలయ్య జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఉప్పలయ్య గౌడ్

**ఆత్మకూరు (ఎం), జూన్ 07(వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం ఆలేరు నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత,పేదల పెన్నిధి శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలన్న కు 50 వ జన్మదిన శుభాకాంక్షలు తెల్పిన ఆత్మకూరు మండల కాంగ్రెస్ ఓబీసీ మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య గౌడ్.అనంతరం శాలువతో సత్కరించి కేకు కట్ చేసి ఆయనకు తినిపించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా, మండల నాయకులు,కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట


తేదీ : 07/05/2025,శనివారం

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 58,19,135/-**

శ్రీ స్వామి వారికి 2700 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 1,35,000/- |
| ప్రధాన బుకింగ్ | - | 3,28,250/- |
| కైంకర్యములు | - | 4,600/- |
| సుప్రభాతం. | - | 21,100/- |
| బ్రేక్ దర్శనం. | - | 3,91,200/- |
| వ్రతాలు | - | 3,47,100/- |
| వాహన పూజలు | - | 28,200/- |
| VIP దర్శనం | - | 13,65,000/- |
| ప్రచారశాఖ | - | 26,820/- |
| పాతగుట్ట | - | 76,780/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 7,16,000/- |
| యాదఋషి నిలయం | - | 1,32,244/- |
| సువర్ణ పుష్పార్చన | - | 99,832/- |
| శివాలయం | - | 5,600/- |
| శాశ్వత పూజలు. | - | 15,000/- |
| పుష్కరణి | - | 1,100/- |
| ప్రసాదవిక్రయం | - | 18,17,89/- |
| లాకర్స్ | - | 500/- |
| అన్నదానం | - | 18,952/- |
| విమాన గోపురం | - | 2,60,000/- |
| లీజెస్ | - | Nill |
| ఇతరములు | - | 27,727/- |



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








# బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక

### అధ్యక్షులుగా నోముల స్వామి, ప్రధాన కార్యదర్శిగా ముత్యాల శివకుమార్

**రామన్నపేట, జూన్ 07( వార్తా వేదిక సూర్య):** గ్రామ ప్రజలు, సంఘం సభ్యుల ఆధ్వర్యంలో రామన్నపేట మండలం నీర్నెముల గ్రామంలో బాబు జగ్జీవన్ రావ్ యువజన సంఘం సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీ సంఘం అధ్యక్షుడిగా నోముల స్వామి, ఉపాధ్యక్షుడిగా చిప్పలపల్లి స్వామి, ప్రధాన కార్యదర్శి ముత్యాల శివ కుమార్, సహాయ కార్యదర్శిలుగా ముత్యాల సాయిలు, చిప్పలపల్లి అంజయ్య, నోముల మల్లేష్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా శనివారం బాబు జగ్జీవన్ యువజన సంఘం నూతన అధ్యక్షుడు నోముల స్వామి మీడియాతో మాట్లాడుతూ.. నీర్నెముల గ్రామ అభివృద్ధిలో బాబు జగ్జీవన్ యువజన సంఘం కృషి ఎనలేనిదని అన్నారు. బాబు జగ్జీవన్ యువజన సంఘం అభివృద్ధికి, అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తామని, అందుకు గ్రామ ప్రజల, సంఘ సభ్యుల సహకారం అందించాలని కోరారు. సంఘం అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు బాబు జగ్జీవన్ రావ్ యువజన సంఘం సభ్యులకు, గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నీర్నెముల గ్రామ ప్రజలు, బాబు జగ్జీవన్ రావ్ యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి ఎమ్మెల్యే సామేల్‌కు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసిన మైనార్టీ సెల్ నాయకులు

**మోత్కూరు, జూన్ 07( వార్తా వేదిక సూర్య):** బక్రీద్ పండుగను పురస్కరించుకొని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్‌ను హైదరాబాద్‌లో ఆయన నివాసంలో



కలసి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపినట్లు మోత్కూరు మైనార్టీ సెల్ మండల నాయకులు మహ్మద్ జావిద్ శనివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.

## అంబులెన్స్ మంజూరు చేయడం పట్ల హర్షం

**భూదాన్ పోచంపల్లి, జూన్ 07( వార్తా వేదిక సూర్య):** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రభుత్వం అంబులెన్స్ మంజూరు చేయడం పట్ల జిల్లా కాంగ్రెస్ నాయకులు తడక వెంకటేష్, సామ మధుసూదన్ రెడ్డి, మర్రి నరసింహారెడ్డిలు హర్షం వ్యక్తం చేశారు . శనివారం పట్టణ కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ప్రమాదాలు సంభవించినప్పుడు అంబులెన్స్ లేకపోవడంతో ప్రజల పాణాలు గాల్లో కలిసిపోయాయని



ఆవేదన వ్యక్తం చేశారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కృషితో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అంబులెన్స్ మంజూరు చేశారని తెలిపారు . ఈ సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భారత లవకుమార్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, నాయకులు అని రెడ్డి జగన్ రెడ్డి, కాసుల అంజయ్య,సురివి వెంకటేష్, కుక్క దానయ్య,గుని గంటి రమేష్, బండారు ప్రకాశ్ రెడ్డి, శ్రీనివాస్,కుక్క స్వామి, మక్తాల నరసింహ, చిన్నలచ్చి లింగస్వామి, చింతల శ్రీశైలం, తోట బాబు, చెన్నబత్తిని బుడ్డ యాదగిరి, నల్ల నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ సామాజిక వర్గానికి మంత్రివర్గంలో అవకాశం కల్పించాలని సీ.ఎం.కు వినతి

**మోత్కూరు, జూన్ 07( వార్తా వేదిక సూర్య):** మాదిగ సామాజిక వర్గానికి మంత్రివర్గంలో అవకాశం కల్పించాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని జూబ్లీహిల్స్ ముఖ్యమంత్రి నివాసంలో శనివారం నాడు



మర్యాదపూర్వకంగా కలిసి కోరినట్లు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ తెలిపారు. తనతో పాటు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ వేముల వీరేశం కాలే యాదయ్య ఉన్నట్లు చెప్పారు.

### కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకై

# ప్రజా పోరాటాలకు సన్నద్ధం కావాలి

**మోత్కూరు,జూన్ 07(వార్తా వేదిక సూర్య):** కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుకై ప్రజా పోరాటాలకు సన్నద్ధం కావాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రజలకు పిలుపు నిచ్చారు.. శనివారం నాడు మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామంలో సిపిఎం పార్టీ శాఖ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ దేశంలో ఏ రాజకీయ పార్టీ అధికారంలోకి వచ్చిన కార్పొరేట్లకు ఆస్తులు సమకూర్చేందుకే పనిచేస్తున్నాయని, నేడు దేశంలో విద్యా, వైద్యం, ఉద్యోగం వ్యాపారం అయ్యాయని సంపన్నులకే తప్ప, పేదలకు సామాన్యులకు దక్కని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. రోజు రోజుకు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైయ్యాయని ఆరోపించారు. ప్రభుత్వరంగ సంస్థలన్నీ ప్రభుత్వాల అధీనంలో ఉండగా, నేడు కేంద్రంలో ఉన్నా బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి అప్పజెప్పుతూ, సహజ వనరులతో సహా ప్రజా ధానాన్ని కార్పొరేట్లకు దోచిపెడుతుందని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అనేక హామీలతో ప్రజలను దగా చేస్తుందన్నారు. కేంద్ర ,రాష్ట్ర



ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలభిస్తూ, ప్రజలను మోసం చేస్తున్న పాలకులపై ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు కురిమేటి యాదయ్య, మెతుకు సాయిలు, దునుక సత్యనారాయణ, బిట్టు రామచంద్రు చిరుమర్తి యాదయ్య, చల్ల సోమయ్య, ,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో రాష్ట్ర ఆయిల్ ఫెడ్ మాజీ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి ప్రత్యేక పూజలు

**మోత్కూరు, జూన్ 07( వార్తా వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలో రాష్ట్ర ఆయిల్ ఫెడ్ మాజీ చైర్మన్, బా.రా.స. జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి -పద్మ దంపతులు పాల్గొన్నారు. ఈనెల 5 నుంచి 8 వరకు జరగనున్న ధ్వజస్తంభం, నవగ్రహాలు ,వీరభద్రుడు, కాలభైరవుడు, పార్వతి దేవి, జంట నాగుల విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమాలలో భాగంగా శనివారం నాడు రామకృష్ణారెడ్డి దంపతులు ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఇది పవిత్రమైన ఆధ్యాత్మిక క్షేత్రం ఆలయ అభివృద్ధికి నిరంతరం తన వంతు పూర్తి సహాయ సహకారాన్ని ఎల్లప్పుడూ అందిస్తానని ఆలయ అభివృద్ధి కమిటీకి భరోసా ఇచ్చారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ గుండెగోని రామచంద్రు గౌడ్ ఆధ్వర్యంలో వేద పండితులు ఆశీర్వచనలలో



పాటు రామకృష్ణారెడ్డి దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బయ్యని రాజు, పట్టూరి అంజయ్య, గుండు శ్రీను నేత, మందుల సురేష్, జాంజూరి బిక్షపతి, బుర్ర కృష్ణ, ఉయ్యాల అంజయ్య, వెంకట్ రెడ్డి, బా.రా.స



నాయకులు. రాంపాక నాగయ్య, పురుగుల మల్లయ్య, ,వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలి

### భూభారతి ద్వారా రైతుల భూ సమస్యలు పరిష్కరించాలి

**నల్లగొండ, చిట్యాల, 07 జూన్ (వార్త వేదిక సూర్య):** రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని, భూభారతి ద్వారా రైతుల భూ సమస్యలను పరిష్కరించాలని, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతుల ముగింపు సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరన్నర కావస్తుందని, ఇప్పటికే రెండు సీజన్లు ముగిసాయని, ఈ వానకాలం సీజన్తో మూడు సీజన్లు అవుతాయని చెప్పారు. ఇప్పటివరకు రైతు భరోసా విడుదల చేయకపోవడంతో రైతులు ప్రైవేట్ వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి, అధిక వడ్డీలకు డబ్బులు తెచ్చుకొని, పంటలను సాగు చేసుకుంటున్నారని,




ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల పెట్టుబడి కోసం అందించే రైతు భరోసాను వెంటనే అందించే విధంగా ప్రభుత్వం నిధులు కేటాయించాలని కోరారు. మూడు సీజన్లకు కలుపుకొని ఒకటేసారి నిధులు విడుదల చేయాలని కోరారు. అదేవిధంగా పెండింగ్ ఉన్న రైతుబంధు నిధులను వెంటనే విడుదల చేసి అందరికి రుణమాఫీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. రైతులకు కావలసిన ఎరువులు విత్తనాలు పురుగుల మందులు అందుబాటులో ఉంచాలని నకిలీ విత్తనాలను పురుగుల మందులను అరికట్టాలని కోరారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టి నకిలీలను అరికట్టాలన్నారు. సాగునీటి విడుదలపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు. ఈ శిక్షణ తరగతులకు ప్రిన్సిపల్‌గా పాలడుగు నాగార్జున వ్యవహరించగా ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, ఐలయ్య, డబ్బీకార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు ప్రభావతి, సయ్యద్ హాసం, చినపాక లక్ష్మీనారాయణ, వీరేపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

### మంత్రివర్గ విస్తరణలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశానికి

# మంత్రి పదవి కేటాయించాలి

**వెలిమినేడు పిఎసిఎస్ చైర్మన్ & నకిరేకల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకుడు ఏనుగు రఘుమారెడ్డి మొక్కులు**

**చిట్యాల రూరల్, 07 జూన్ (వార్త వేదిక సూర్య):** రాష్ట్రంలో జరిగే మంత్రివర్గ విస్తరణలో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం కి మంత్రి పదవి దక్కాలని కాంక్షిస్తూ ప్రత్యేక పూజలు చేసి మొక్కుకున్న వెలిమినేడు వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ & నకిరేకల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకుడు ఏనుగు రఘుమా రెడ్డి.

అనంతరం రఘుమారెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రజా నాయకులు, బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి,తెలంగాణ ఉద్యమ కారుడు నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశంకుకి మంత్రి వర్గ విస్తరణలో భాగంగా మంత్రిపదవి రావాలని వేములకొండ శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించి, మంత్రి పదవి దక్కాలని మొక్కులు



మొక్కుకున్నారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు దేశబోయిన లింగస్వామి. ఏనుగు పద్మా రెడ్డి దేశబోయిన మల్లేషలి గారు తదితరులు పాల్గొన్నారు.





# ప్రధాని మోడీ పిలుపుమేరకు పర్యావరణాన్ని పరిరక్షించాలి

### బూత్ స్థాయిలో మొక్కలు నాటే కార్యక్రమానికి ప్రారంభించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.కాసం వెంకటేశ్వర్లు

**చిట్యాల, 07 జూన్ (వార్త వేదిక సూర్య):** శనివారం రోజున చిట్యాల పట్టణ కేంద్రంలో బిజెపి పట్టణ అధ్యక్షులు గుండాల నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు మొక్కలు నాటి అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తూ నరేంద్ర మోడీ గారు విజయవంతంగా 11 సంవత్సరాల పరిపాలనలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ భారతదేశాన్ని ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాలకు దీటుగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్న సందర్భంగా 11 సంవత్సరాల గుర్తుగా ప్రతి బూత్ లో ప్రతి మండల పట్టణ కేంద్రాల్లో బిజెపి నాయకులు కార్యకర్తలు 11 మొక్కలు నాటాలని మోడీ గారు పిలుపుమేరకు ప్రపంచ పర్యావరణాన్ని పరిరక్షించాలని పిలుపునివ్వడం జరిగింది అని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి దళిత మూత రాష్ట్ర కార్యదర్శి నాయకులు మాస శ్రీనివాస్. మాజీ బిజెపి జిల్లా అధికార ప్రతినిధి చికిలం మెట్ల అశోక్. బొడిగే అశోక్.పొట్లపల్లి నర్సింహా గౌడ్. బండ మధుకర్ రెడ్డి.పల్స శ్రీనివాస్. పబ్బు వెంకన్న చిన్నిని జాని. పొట్లపల్లి శుభాష్ గౌడ్. నడింపల్లి శ్రీను.మునుకుంట్ల గణేష్.కందుకూరి నవీన్.జయరాపు రామకృష్ణ.బానుక ఉదయ్. కడింగి నాగారాజు.నల్ల మల్లారెడ్డి. ముక్కముల పరమేష్ దామరోజు. నాగరాజు చిట్యాల నకిరేకల్ నియోజకవర్గ జిల్లా నాయకులు పట్టణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY





# రాజీవ్ స్వగృహ ప్లాట్ల వేలం

### ఆదాయం కోసం సర్కార్ ఆమోదం

**హైదరాబాద్,జూన్7(వార్త వేదిక సూర్య):**
రాష్ట్రంలో రాజీవ్ స్వగృహ హౌసింగ్ బోర్డు ఫ్లాట్లు, స్థలాలు విక్రయంపై సర్కారు ప్రత్యేక దృష్టి సారించింది. అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి అవసరమైన నిధుల సమీకరణలో భాగంగా పలు ప్రాంతాల్లో ఉన్న ఖాళీ స్థలాలు, ఫ్లాట్లు బహిరంగ వేలం వేయాలని హౌసింగ్ బోర్డు, రాజీవ్ స్వగృహ సంస్థలు నిర్ణయించాయి. ఇందుకు సంబంధించి గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధప్రకాశ్, హౌసింగ్ బోర్డు కమిషనర్ వీపీ గౌతం సిద్ధం చేసిన ప్రతిపాదనలకు వనరుల సమీకరణపై ఏర్పాటైన మంత్రి వర్గ ఉపసంఘం ఆమోదం తెలిపింది. ఈనెల 20వ తేదీ నాటికి ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేయాలని, అందుకు తగ్గ ఏర్పాట్లు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. రాజీవ్ స్వగృహ ఆధ్వర్యంలో పలు జిల్లాల్లోని 11 ప్రాంతాల్లో ఇప్పటికే పూర్తయి, పాక్షికంగా పూర్తయిన అపార్ట్ మెంట్ల ఫ్లాట్లతో పాటు, ఓపెన్ ప్లాట్లు, హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో నాలుగు ప్రాంతాల్లోని ఓపెన్ ప్లాట్లు, ఖాళీ స్థలాలు బహిరంగ వేలం ద్వారా విక్రయించనున్నారు. ఎటువంటి వివాదాలు లేని భూములు, మంచి అందుబాటులో ఉండే సరసమైన ధరలతో నిర్మించిన అపార్ట్‌మెంట్లు, ఫ్లాట్లు కొనుగోలు చేసుకునేందుకు ఆసక్తి ఉన్నవారు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని గృహ నిర్మాణ సంస్థ కమిషనర్ గౌతం విజ్ఞప్తి చేశారు.

## సోనియాకు అస్వస్థత: సిమ్లా ఆస్పత్రిలో చేరిక

**సిమ్లా,జూన్7(వార్త వేదిక సూర్య):**
కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీ అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆమెను సిమ్లాలోని ఇందిరాగాంధీ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో శనివారం నాడు చేర్చారు. ప్రస్తుతం ఆమెకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఆసుపత్రిలో సోనియాగాంధీ చేరిన



విషయాన్ని హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు ప్రిన్సిపల్ అడ్వైజర్ (మీడియా) నరేష్ చౌహాన్ ధ్రువీకరించారు. స్వల్ప ఆరోగ్య సమస్యలతో రొటీన్ హెల్త్ చెకప్ కోసం ఆమె ఆసుపత్రిలో చేరినట్టు చెప్పారు. ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందని తెలిపారు. సోనియాగాంధీకి ఎంఆర్ఐ పరీక్షలు జరిపినట్టు తెలుస్తోంది. 78 ఏళ్ల సోనియాగాంధీ చివరిసారిగా మే 27న దివంగత ప్రధాని జవహర్‌లా నెహ్రూ 61వ వర్ధంతి సందర్భంగా కనిపించారు.

## ఛత్తీస్‌ఘడ్‌లో కొనసాగుతున్న ఎన్‌కౌంటర్

### తాజా కాల్పుల్లో మరో ఐదుగురు మావోల హతం

**రాయ్‌పూర్,జూన్7(వార్త వేదిక సూర్య):** ఛత్తీస్‌గఢ్ అడవుల్లో గత కొన్ని రోజులుగా తుపాకుల మోత మోగుతోంది. ఆపరేషన్ కగార్‌లో భాగంగా యాంటీ నక్సల్ ఆపరేషన్ చేపట్టిన భద్రతా దళాలు.. కంటికి కనిపించిన మావోయిస్టులను కాల్చుకుంటూ పోతున్నాయి. ఇప్పటికే పలువురు అగ్రనేతలు ఎదురు కాల్పుల్లో మృతి చెందిన విషయం తెలిసిందే. తాజాగా శనివారం కూడా ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. బీజాపూర్ ల్లాలోని నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో శనివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు మావోయిస్టులు మరణించారు.
ఘటనాస్థలిలో రెండు ఏకే 47 రైఫిళ్లు, భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నాలుగు రోజులుగా అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టులు మరణించారు. బీజాపూర్ జిల్లాలోని నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్నారనే సమాచారం మేరకు జిల్లా రిజర్వ్ గార్డ్స్(డీఆర్‌జీ), స్పెషల్ టాస్క్‌ఫోర్స్(ఎస్‌టీఎఫ్) భద్రతా దళాలు గత నాలుగు రోజులుగా సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో గురు, శుక్రవారాల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో సుధాకర్, భాస్కర్ మరణించారు. భాస్కర్‌పై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.20 లక్షలు, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం రూ.25 లక్షల రివార్డు ప్రకటించగా, సుధాకర్‌పై రూ.40 లక్ష రివార్డు ఉన్నది.

## తెలుగు రాష్ట్రాల్లో విషాద ఘటనలు

### నదిలో గల్లంతయి ఏడుగురు యువకుల మృతి

### ఎపిలో ఒకరు, తెలంగాణలో ఆరుగురు మృత్యువాత

**అల్లూరు/భూపాలపల్లి,జూన్7(వార్త వేదిక సూర్య):**
తెలుగు రాష్ట్రాల్లో వేర్వేరు చోట్ల రెండు విషాదాలు చోటు చేసుకున్నాయి. నదిలో ఈతకు వెళ్లిన యువకులు గల్లంతు అయ్యారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని సీలేరు నదిలో సరదాగా నదీ స్నానానికి వెళ్లిన ఐదుగురు యువకులు ప్రవాహ వేగానికి కొట్టుకుపోయారు. అదే సమయంలో స్థానికులు గమనించి నదిలోకి యువకులను కాపాడేందుకు ప్రయత్నించారు. వీరిలో నలుగురు ఒడ్డుకు చేర్చగలిగారు కానీ, అభిలాష్ అనే యువకుడు మాత్రం గల్లంతయ్యాడు. చింతూరు మండలంలోని మోతుగూడెం సమీపంలో ఈ విషాదం సంభవించింది.

నదిలో కొట్టుకుపోయిన యువకుడి ఆచూకీ కనిపెట్టేందుకు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఇకపోతే అలాగే తెలంగాణలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోనూ ఆరుగురు నదీ స్నానానికి వెళ్లి గల్లంతయ్యారు. కాళేశ్వరం ప్రాజెక్టులో మేడిగడ్డ బ్యారేజి ఎగువ ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. గోదావరిలో స్నానానికి వెళ్లిన ఏడుగురు యువకులు ప్రమాదవశాత్తూ ప్రవాహవేగానికి కొట్టుకుపోగా.. ఒకరు మాత్రమే సురక్షితంగా బయటపడిగలిగారు. గల్లంతైన వారిలో నలుగురు యువకులు అంబటిపల్లికి చెందినవారు కాగా మిగతా ఇద్దరు కొర్లకుంట గ్రామస్థులు. కాగా, అంబటిపల్లికి చెందిన నలుగురూ ఒకే కుటుంబానికి చెందినవారని సమాచారం. ప్రమాద ఘటన గురించి తెలిసి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. జాలర్ల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. మహదేవపూర్ మండలం అంబటిపల్లి దగ్గరలో గల మేడిగడ్డ బ్యారేజీ వద్ద ఈ ఘటన చోటు చేసుకుంది. అయితే, గల్లంతైన వారిలో అంబటిపల్లి గ్రామానికి చెందిన నలుగు యువకులు పత్తి మధుసూదన్, పత్తి శివ మనోజ్, తొగరి రక్షిత్, కర్నాల సాగర్, ఉండగా.. కొర్లకుంట గ్రామానికి చెందిన ఇద్దరు యువకులైన పందు, రాహుల్ గోదావరిలో ఈరోజు సాయంత్రం స్నానానికి వెళ్లగా ప్రమాదవశాత్తు గోదావరి నదిలో పడి గల్లంతు అయ్యారు. కాగా, విషయం తెలుసుకున్న మహాదేవపూర్ ఎస్ఐ పవన్ కుమార్ సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్నారు. గల్లంతమైన యువకుల కొరకు గాలింపు చర్యలు చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు. ఇక, మేడిగడ్డ ఘటనపై మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. అధికారులకు వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు.

# ఎఐజి ఆస్పత్రిలో స్వల్ప అగ్నిప్రమాదం

### అంబులెన్స్‌లో మంటలు చెలరేగి దగ్ధం



**హైదరాబాద్,జూన్7(వార్త వేదిక సూర్య):**
హైదరాబాద్ నగరంలోని గచ్చిబౌలి ఏఐజీ హాస్పిటల్ గ్రౌండ్ ఫ్లోర్‌లో శనివారం స్వల్ప అగ్ని ప్రమాదం సంభవించింది. అత్యవసర విభాగం వద్ద పార్కింగ్ చేసిన అంబులెన్స్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వాహనం నుంచి బయటకు పొగలు వ్యాపించాయి. మంటలు వ్యాపించడంతో రోగులు, రోగుల బంధువులు భయాందోళనకు గురై అక్కడి నుంచి బయటకు పరుగులు తీశారు. మంటలను గుర్తించిన ఆస్పత్రి సిబ్బంది వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందజేశారు. అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన అక్కడకు చేరుకుని రెండు ఫైర్ ఇంజన్లతో మంటలను అదుపు చేశారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. ప్రమాదంలో అంబులెన్స్ పూర్తిగా దగ్ధమైంది. ఏఐజీ ఆస్పత్రికి నిత్యం రోగులు వస్తుంటారు. రద్దీగా ఉన్న ప్రాంతంలో ఈ ప్రమాదం జరగడంతో అంతా ఉలిక్కిపడ్డారు. అగ్నిప్రమాదంతో ఏఐజీ ఆస్పత్రి వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. దీంతో ట్రాఫిక్ పోలీసులు కూడా అక్కడకు చేరుకుని 30 నిమిషాల పాటు శ్రమించి పూర్తిగా ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. అయితే మంటలు ఎలా వచ్చాయనే దానిపై ఆస్పత్రి సిబ్బందితో పాటు ఫైర్ సిబ్బంది కూడా విచారణకు ఆదేశించారు. ఇదే ఆస్పత్రిలో గత కొద్దిరోజులుగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ చికిత్స పొందుతున్నారు. ఆయనను పరామర్శించేందుకు బీఆర్ఎస్‌కు చెందిన రాజకీయ నేతలు ఆస్పత్రికి వచ్చి వెళ్తున్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా ఉదయం ఆస్పత్రికి వచ్చి మాగంటి కుటుంబసభ్యులను పరామర్శించారు. వాళ్లకు ధైర్యం చెప్పారు. మాగంటి గోపీనాథ్‌కు అందుతున్న చికిత్స వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వచ్చి వెళ్లిన కాసేపటికే అగ్నిప్రమాదం చోటు చేసుకోవడం సంచలనంగా మారింది. మాగంటిని పరామర్శించేందుకు బీఆర్ఎస్ నేతలతో పాటు కాంగ్రెస్ నేతలు కూడా ఆస్పత్రికి వస్తున్నారు. ఎమ్మెల్యే ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీస్తున్నారు. అయితే ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆరోగ్య పరిస్థితి ఇంకా విషమంగా ఉంది. అపస్మారస్థితిలో ఉన్న ఎమ్మెల్యేకు వైద్యులు వెంటిలేటర్‌పై చికిత్స అందజేస్తున్నారు. రెండు రోజుల క్రితం ఆయనకు ఛాతినొప్పి రావడంతో కుటుంబసభ్యులు వెంటనే ఏఐజీ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు ఆయనకు సీపీఆర్ చేశారు.
ఆ తరువాత వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందజేస్తున్నారు. నిన్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కూడా ఆస్పత్రికి వచ్చి ఎమ్మెల్యే కుటుంబసభ్యులను పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి మాగంటి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు.

# అవాస్తవాలు ప్రచారంలో ముందున్న రాహుల్

### మహారాష్ట్ర ఎన్నికలపై వ్యాఖ్యలు దుర్మార్గం

### మండిపడ్డ సిఎం దేవేంద్ర ఫడ్నవీస్



**ముంబై,జూన్7(వార్త వేదిక సూర్య):**
మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను ఉద్దేశిస్తూ కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. దీంతో ఆయనపై భాజపా తీవ్ర విమర్శలు చేస్తోంది. తాజాగా రాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ రాహుల్‌పై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ రాష్ట్ర ఓటర్లను అవమానించారని,. ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. క్షేత్రస్థాయిలోని వాస్తవాలను తెలుసుకుని మాట్లాడాలి. తప్పుడు సమాచారం వ్యాప్తి చేయడం ఆయన అలవాటుగా మార్చుకున్నారు. తాను ఏం మాట్లాడుతున్నారో అతడికైనా అర్థం అవుతోందా..అని ప్రశ్నించారు. తప్పుడు ప్రచారం మానుకోకపోతే ఆయన పార్టీ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుంది. వారి తీరు ఇలాగే కొనసాగితే ఎప్పటికీ గెలవలేరు. ఈ విషయాన్ని రాహుల్ అర్థం చేసుకోవాలి. ఇకనైనా మేలుకోండి అంటూ హెచ్చరించారు. గతంలో ఆయన చేసిన అసత్య ప్రచారంపై స్పందించిన ఎన్నికల కమిషన్ సాక్ష్యాధారాలతో అవన్నీ అసత్యాలని నిరూపించింది. గత ఎన్నికల ఓటర్ల జాబితాను తాజాగా విడుదల చేసింది. అసత్యాలు మాని ప్రజలకు మంచి చేసేందుకు కృషి చేయండని ఫడణవీస్ సూచించారు. కాగా.. గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించేందుకు కమలం పార్టీ మ్యాచ్ ఫిక్సింగ్‌కు పాల్పడిందని రాహుల్ గాంధీ ఆరోపించారు. నకిలీ ఓటర్ల నమోదు, పోలింగ్‌లో అవకతవకలు, ఆధారాలను దాయడం వంటి చర్యలకు పాల్పడ్డారని ఆరోపించారు. భాజపా ఎందుకు అలా ప్రవర్తించిందో అర్థం చేసుకోవడం పెద్ద కష్టం కాదని.. రిగ్గింగ్ అనేది మ్యాచ్ ఫిక్సింగ్ లాంటిదని వ్యాఖ్యానించారు. మోసం చేసే పార్టీ ఆటలో గెలవొచ్చు.. కానీ అలాంటి విజయం వ్యవస్థలను దెబ్బతీస్తుందని రాహుల్ అన్నారు. మహారాష్ట్ర వలే బిహార్‌లోనూ అదే పరిస్థితి పునరావృతం కానుందని విమర్శించారు. దీనిపై స్పందించిన భాజపా రాహుల్‌కు కౌంటర్ ఇచ్చింది.

# మహారాష్ట్ర ఎన్నికల్లో రిగ్గింగ్

### రాహుల్ ఆరోపణలపై ఇసి తీవ్ర స్పందన

### ఇది నిరాధార ఆరోపణలని వెల్లడి




**న్యూఢిల్లీ,జూన్7(వార్త వేదిక సూర్య):**
మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలపై ఎన్నికల కమిషన్ తీవ్రంగా స్పందించింది. రాహుల్ వాదనలు నిరాధారమని, చట్ట నియమాలకు అవమానమని ఎన్నికల కమిషన్ పేర్కొంది. ఎన్నికల కమిషన్ 2024 డిసెంబర్ 24న కాంగ్రెస్‌కు పంపిన సమాధానంలో ఈ వాస్తవాలన్నింటినీ ఎన్నికల కమిషన్ తన వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. ఇలాంటి అంశాలను మళ్లీ మళ్లీ లేవనెత్తడం ద్వారా ఈ వాస్తవాలన్నింటినీ పూర్తిగా విస్మరించినట్లు కనిపిస్తోంది. ఎవరైనా ఏదైనా తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తే అది చట్టంపై అగౌరవానికి సంకేతం మాత్రమే కాకుండా, వారి సొంత రాజకీయ పార్టీ నియమించిన వేలాది మంది ప్రతినిధుల ప్రతిష్టను కూడా దెబ్బతీస్తుందని ఎన్నికల కమిషన్ పేర్కొంది. ఇది ఎన్నికల సమయంలో అవిశ్రాంతంగా, పారదర్శకంగా పనిచేసే లక్షలాది మంది ఎన్నికల సిబ్బందిని నిరాశ పరుస్తుంది. ఓటర్ల నుంచి ఏదైనా ప్రతికూల నిర్ణయం తర్వాత ఇలా చెప్పడం ద్వారా ఎన్నికల కమిషన్‌ను అపఖ్యాతి పాలు చేయడానికి ప్రయత్నించడం పూర్తిగా అసంబద్ధం అని పేర్కొంది. గత ఏడాది నవంబర్‌లో జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని రాహుల్ ఆరోపించారు. ఇదే తరహాలో త్వరలో బిహార్‌లో జరుగనున్న ఎన్నికల్లోనూ రిగ్గింగ్ జరుగుతుందని ఆరోపించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ట్వీట్ చేశారు.
మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల రిగ్గింగ్‌పై రాహుల్ రాసిన కథనాన్ని ఓ పత్రికలో పోస్టు చేశారు. ఆ పత్రిక రిపోర్టును ఆయన తన ఎక్స్‌లో షేర్ చేశారు. రిగ్గింగ్ ప్రజాస్వామ్యానికి 2024 మహారాష్ట్ర ఎన్నికలు బ్లూప్రింట్ అని, ఆ రిగ్గింగ్ ఎలా జరిగిందో ఈ ఆర్టికల్‌లో తెలుస్తుందన్నారు. ఐదు దశల్లో రిగ్గింగ్ జరుగుతుందని రాహుల్ పేర్కొన్నారు. తొలి దశలో ఎన్నికల సంఘంలో రిగ్గింగ్ పక్రియ ప్రారంభమవుతుందని.. ఎలక్టోరల్ రోల్‌కు నకిలీ ఓటర్లను జోడిస్తారని ఆరోపించారు. ఆ తర్వాత బోగస్ ఓట్ల ఆధారంగా బీజేపీ గెలుస్తుందని, ఆధారాలను దాచిపెడుతారని విమర్శించారు. రిగ్గింగ్‌ను మ్యాచ్ ఫిక్సింగ్‌తో పోల్చారు. చీటింగ్ చేసిన పార్టీ గెలుస్తుందని, కానీ దాని వల్ల వ్యవస్థలన్నీ నష్టపోతాయన్నారు. ప్రజల్లో విశ్వాసం నాశనం అవుతుందన్నారు. మహారాష్ట్రలో జరిగిన మ్యాచ్ ఫిక్సింగ్.. త్వరలో బీహార్ ఎన్నికల్లో జరుగ బోతోందన్నారు. మ్యాచ్ ఫిక్స్ ఎన్నికలు ఏ ప్రజాస్వామ్య దేశానికైనా విషం లాంటిందని వ్యాఖ్యానించారు.






www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY




## భూ భారతిలో దరఖాస్తు చేసుకున్న ప్రతి రైతుకు రసీదు ఇవ్వాలి

**రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఆకుల ధర్మయ్య**

**చౌటుప్పల్, 07 జూన్ (వార్త వేదిక సూర్య):**
భూభారతిలో దరఖాస్తు చేసుకున్న ప్రతి రైతుకు రసీదు ఇవ్వాలని రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఆకుల ధర్మయ్య కోరారు. శనివారం తెలంగాణ రైతు సంఘం కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. చౌటుప్పల ముస్సిపాలిటీ నూతన కమిటీ ఏర్పాటుకు



ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆకుల ధర్మయ్య మాట్లాడుతూ భూ భారతిలో మున్సిపాలిటీలోని వ్యవసాయ భూములకు ప్రతి సర్వే నెంబర్ సర్వే చేసి హద్దులు నిర్ణయించాలని డిమాండ్ చేశారు, చెరువులు కుంటలు పూడిక తీసి మరమ్మత్తులు చేసి నీటితో నింపేటట్లు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతి రైతుకు రైతు బీమా ఇవ్వాలని, వ్యవసాయదారులకు విత్తనాలు ,ఎరువులు ,సబ్సిడీ మీద అందివ్వాలని కోరారు, భూభారతిలో ప్రతి దరఖాస్తు చేసుకున్న రైతుకు రసీదు ఇవ్వాలని డిమాండ్ చేశారు, సన్న కారు రైతులకు సబ్సిడీ మీద బోర్లు వేయాలని పాడి పశువులను ఇవ్వాలని డిమాండ్ చేశారు, అనంతరం తెలంగాణ రైతు సంఘం చౌటుప్పల్ మున్సిపల్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది, నూతన అధ్యక్షులుగా బొడ్డు అంజిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఆకుల ధర్మయ్య, కోశాధికారిగా పర్ని ధర్మారెడ్డి, ఉపాధ్యక్షులుగా సప్పిడి శ్రీనివాసరెడ్డి, నాయకులు గోశిక కరుణాకర్, అంతటి అశోక్, బోయ యాదయ్య, కృష్ణ, మహేష్, పాండు, ఐలయ్య, చంద్రయ్య, శ్రీనివాస్ రెడ్డి పాల్గొనడం జరిగింది.

## ఇంటింటికి యోగ ప్రచారం

**నల్లగొండ,చిట్యాల, 07 జూన్ (వార్త వేదిక సూర్య):** అందరూ యోగ ప్రతిరోజు చేసి ఆనందంగా ఉండాలని హెూమియో డిస్పెన్సరీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తయ్యభ కౌసర్ అన్నారు. అంతర్జాతీయ 11వ యోగ మాస ఉత్సవాల్లో శనివారం చిట్యాల లోని ముత్యాలమ్మ గూడెం, శివనేనిగూడెం రోడ్డు, శివాజీ నగర్, పెద్దబావి గూడలలో




ఇంటింటికి, గడపగడపకు యోగ ప్రచారం చేసారు. ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని యోగ పట్ల ప్రజలకు అవగాహన కల్పించి మాట్లాడుతూ.. ఆరోగ్యానికి మించిన ఆనందం ఏది లేదని అందుకు ప్రతిరోజు యోగ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ సరిత, యోగా ఇన్స్ట్రక్టర్లు కేబీ ప్రసాద్, వైష్ణ వి, ఆశ వర్కర్ లు జయమ్మ, సైదమ్మ, శైలజ, గీత, రజిత, కవిత లు పాల్గొన్నారు.



బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకుంటున్న ముస్లిం సోదరులు



ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్ధనలు చేస్తున్న ముస్లిం సోదరులు

# చౌటుప్పల్‌లో ఘనంగా బక్రీద్ పండుగ

**చౌటుప్పల్,07 జూన్ (వార్త వేదిక సూర్య):**
చౌటుప్పల్ మున్సిపాలిటీతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో శనివారం కరుణ, త్యాగం, భక్తి, విశ్వాసాలకు ప్రతీక అయిన బక్రీద్ పండుగ ను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. స్థానిక ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒకరిని మరొకరు ఆలింగనం చేసుకుని బక్రీద్ పండుగ శు భాకాంక్షలు తెలుపుతున్నారు. ముస్లిం సోదరులకు పలువురు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, పోలీసులు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పండుగ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా ఉండేందుకు గాను చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్, పోలీసులు తగిన జాగ్రతలు తీసుకున్నారు.



ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుతున్న పోలీసులు

# భారత్ గొప్పతనాన్ని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన ప్రధాని మోడీ

**- కల్పన ఐలయ్య యాదవ్**

**చౌటుప్పల్, 07 జూన్ (వార్త వేదిక సూర్య):**
భారతదేశం గొప్పతనాన్ని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన గొప్ప నేత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అని బిజెపి నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడు దర్శనం వేణు కుమార్, చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన ఐలయ్య యాదవ్‌లు తెలిపారు.
చౌటుప్పల్ మున్సిపాలిటీలోని లింగోజిగూడెం శ్రీ చీకోటి విజయలక్ష్మి గార్డెన్ లో శనివారం పార్టీ అధ్యక్షురాలు కల్పన ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో వికసిత భారత్, అమృతకాలం, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పరిపాలన 11 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా చౌటుప్పల్ మున్సిపాలిటీ కార్యాశాల నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి ఎన్నో సంస్కరణలు ప్రవేశపెట్టి బడుగు బలహీన వర్గాలకు ఆషా జ్యోతిగా మారారన్నారు. పహల్గాంలో ఉగ్రవాదులు అభం శుభం తెలియని అమాయకులను బలిగొన్న సందర్భంగా భారత ప్రభుత్వం ఆపరేషన్ సింధూర్ చేపట్టి పాకిస్తాన్ ఉగ్రవాదులను అంతం చేసి భారత మహిళల సింధూరానికి రక్షణగా నిలబడ్డ మన జవానులకు వందనాలు సమర్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకర్, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, ఆలే చిరంజీవి, పోలోజు శ్రీధర్ బాబు, కట్ట కృష్ణ, నల్ల అంజయ్య, కడారి ఐలయ్య, తోకల సాయికుమార్, బుడ్డ సురేష్, గుండెబోయిన వేణు తదితరులు పాల్గొన్నారు.



**చౌటుప్పల్ రూరల్ లో....**

చౌటుప్పల్ మండలంలోని ఎల్లగిరి రెక్కల సత్తిరెడ్డి గార్డెన్లో మండల పార్టీ అధ్యక్షుడు కైరం కొండ అశోక్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పరిపాలన వికసిత్ భారత్, అమృతకాలం సేవ, సుపరిపాలన పేదల సంక్షేమం కోసం 11 సంవత్సరాలుగా చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను కార్యకర్తలకు వివరించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి, ఈ సమావేశ ఇన్చార్జి పిట్టల శ్రీనివాస్, దూడల భిక్షం, రీక్కల సుధాకర్ రెడ్డి, చినుకని మల్లేశం గడ్డం నరసింహ, మండల ప్రధాన కార్యదర్శులు పద్ధతి శేఖర్, యాస అశోక్ రెడ్డి, నాటి మల్లేశం, ఊదరి దివ్య, పులిగిల్ల శ్రీనివాస్, బర్మ నాగరాణి, పగిళ్ల లింగారెడ్డి, నునే మాధవి, సహదేవ్, తోకల మహేందర్ రెడ్డి, ఫకీర్ పారిజాత, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ | SPORTS

## ఆర్‌సీబీ అత్యుత్సాహమే తొక్కిసలాటకు కారణం

**బీసీసీఐ సెక్రటరీ దేవ్‌జిత్ సైకియా వెల్లడి**

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) విజయోత్సవ వేడుకల్లో చోటు చేసుకున్న తొక్కిసలాటకు ఆ ఫ్రాంచైజీ అత్యుత్సాహమే ప్రధాన కారణమని భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) సెక్రటరీ దేవ్‌జిత్ సైకియా అన్నారు. కాస్త సమయం తీసుకొని వేడుకలు నిర్వహించి ఉంటే ఈ దురదృష్టకర సంఘటన చోటు చేసుకునేది కాదని అభిప్రాయపడ్డారు. తగు జాగ్రత్తలు తీసుకొని ఉంటే



ప్రాణ నష్టం తప్పేదన్నారు. ఐపీఎల్ 2025 సీజన్‌లో విజేతగా నిలిచిన ఆర్‌సీబీ.. 18 ఏళ్లుగా ఊరిస్తున్న టైటిల్‌ను అందుకుంది. దాంతో ఆ జట్టు అభిమానుల ఆనందానికి హద్దే లేకుండా పోయింది. దేశవ్యాప్తంగా ఆర్‌సీబీ అభిమానులు.. తమ అభిమాన జట్టు విజయాన్ని సెలెబ్రేట్ చేసుకున్నారు. ఆర్‌సీబీ సైతం బెంగళూరు వేదికగా విజయోత్స వేడుకలను నిర్వహించింది. ఆర్‌సీబీ ఫ్రాంచైజీ పిలుపుతో విజయోత్సవ సంబరాలకు అభిమానులు లక్షల్లో తరలివచ్చారు. దాంతో బెంగళూరు మొత్తం ఎరుపుమయంగా మారింది. సరైన ప్రణాళిక లేకపోవడంతో పాటు పోలీసుల భద్రతా వైఫల్యం కారణంగా చిన్నస్వామి స్టేడియం ముందు భారీ తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో 11 మంది మృతి చెందగా.. 50 మంది గాయపడ్డారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులతో పాటు ఓ మహిళ కూడా ఉంది. ఈ ఘటనపై దేశవ్యాప్తంగా ఆగ్రహం వ్యక్తమవుతోంది.ఈ సంఘటనపై తాజాగా మీడియాతో మాట్లాడిన బీసీసీఐ సెక్రటరీ దేవ్‌జిత్ సైకియా.. ఇలాంటి ఘటనలను మౌనంగా చూస్తూ ఉండలేమని చెప్పారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా వేడుకల నిర్వహణ విషయంలో మార్గదర్శకాల జారీకి ఆలోచన చేస్తున్నామని చెప్పారు. 'ఆర్‌సీబీ ఫ్రాంచైజీ తొందరపాటు కారణంగానే ఈ ఘటన చోటు చేసుకుంది. కాస్త సమయం తీసుకొని వేడుకలు చేసుకుంటే ప్రాణ నష్టం తప్పేది. బీసీసీఐ ఆధ్వర్యంలో జరిగే వేడుకలను మేం పకడ్బందీగా నిర్వహిస్తాం. కాస్త సమయం తీసుకుంటాం. టీ20 ప్రపంచకప్ విజయానంతరం ముంబైలో విక్టరీ పరేడ్‌కు కాస్త సమయం తీసుకున్నాం. బెంగళూరులో కూడా అదే చేయాల్సింది. బెంగళూరు జరిగింది దురదృష్టకర ఘటన. ఇది ఆర్‌సీబీకి సంబంధించిన ప్రైవేట్ వ్యవహారం. కానీ మేం మౌనంగా చూస్తూ ఉండలేం. ఈ దేశంలో క్రికెట్ సంబంధిత వ్యవహారాలకు మేం బాధ్యత తీసుకోవాల్సిందే. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రయత్నిస్తాం.'అని సెక్రటరీ దేవజిత్ సైకియా అన్నారు. ఇప్పటికే ఈ ఘటనపై న్యాయ విచారణకు కర్ణాటక ప్రభుత్వం ఓ కమిటీని నియమించింది. విచారణ చేపట్టిన పోలీసులు ఆర్‌సీబీ ఫ్రాంచైజీతో పాటు కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అధ్యక్షుడు రఘురామ్ భట్, ఈవెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీ డీఎన్ఏ ఎంటర్‌టైన్‌మెంట్‌పై కేసులు నమోదు చేశారు. ఆర్‌సీబీ మార్కెటింగ్ హెడ్ నిఖిల్ సొసెలెతో పాటు ఈవెంట్ ఆర్గనైజర్స్ సునీల్ మాథ్యూ, కిరణ్, సుమంత్‌లను అరెస్ట్ చేశారు. మరోవైపు ఈ ఘటనకు బాధ్యులను చేస్తూ కర్ణాట ప్రభుత్వం బెంగళూరు పోలీస్ కమిషన్ బి దయానంద్‌ను సస్పెండ్ చేసింది. సీఎం సిద్ధరమయ్య పొలిటికల్ సెక్రటరీ కూడా విధుల నుంచి తొలగించారు. మరికొందరు ఉన్నతాధికారులపైనా సస్పెన్షన్ వేటు పడింది.



## నార్వే చెస్ టోర్నీ ఛాంపియన్‌గా కార్ల్‌సన్


నార్వే చెస్ 2025 టోర్నమెంట్‌లో ప్రపంచ ఛాంపియన్ దొమ్మరాజు గుకేశ్ చివరి రౌండ్‌లో ఊహించని రీతిలో ఓటమి చెందడం వల్ల మూడో స్థానానికే పరిమితయ్యాడు. దీంతో ప్రపంచ నంబర్ వన్ మాగ్నస్ కార్ల్‌సన్ తన చివరి రౌండ్‌లో గెలిచిన టైటిల్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. ఉత్కంఠగా జరిగిన పదో రౌండ్‌లో గుకేశ్‌కు తీవ్ర నిరాశనే మిగిల్చింది. తొమ్మిదో రౌండ్ వరకు గుకేశ్ 14.5 పాయింట్లతో రెండో స్థానంలో ఉన్నాడు. టైటిల్ రేసులో ఉన్న గుకేశ్ పదో రౌండ్‌లో ఫాబియానో కరువానా (అమెరికా)తో తలపడ్డాడు. నువ్వా నేనా అన్నట్లు సాగిన ఈ రౌండ్‌లో చివరి క్షణాల్లో గుకేశ్ ఓడిపోయాడు. దీంతో మూడో స్థానానికి పరిమితమయ్యాడు. అగ్రస్థానంలో ఉన్న కార్ల్‌సన్ చేతిలో అర్జున్ ఓడిపోయాడు.ఇక మహిళల విభాగంలో కోనేరు హంపి కూడా మూడో స్థానంతోనే టోర్నీని ముగించింది. తొమ్మిదో రౌండ్‌లో లీ టింగ్‌జీ (చైనా) చేతిలో ఓడి 13.5 పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. చివరి రౌండ్‌లో వెన్‌జున్ (చైనా)తో హంపి క్లాసికల్ గేమ్‌ను డ్రా చేసుకుంది. అయితే ఆర్మగెడినో విభాగంలో హంపి విజయం సాధించింది. దీంతో హంపి ఖాతాలో 15 పాయింట్లు వచ్చి చేరాయి. అగ్రస్థానంలో ఉన్న అనా ముజ్‌చుక్ (ఉక్రెయిన్, 16.5), వైశాలితో జరిగిన క్లాసికల్ గేమ్‌ను డ్రా చేసుకోవడం వల్ల టైటిల్‌ను సొంతం చేసుకుంది. చివరి రౌండ్‌లో పుంజుకున్న చైనా క్రీడాకారిణి లీ టింగ్‌జీ (16) రెండో స్థానం సాధించింది.



## శ్రీలీల కొంటె చూపు

టాలీవుడ్ కోలీవుడ్ బాలీవుడ్ .. పరిశ్రమ ఏదైనా శ్రీలీల కొంటె చూపులకు దాసోహం అనాల్సిందే! అందానికి అందం, ప్రతిభ ఈ అమ్మడి సొంతం. ముఖ్యంగా డ్యాన్సింగ్ క్వీన్ గా ఓ వెలుగు వెలుగుతున్న శ్రీలీలలో గ్లామ్ యాంగిల్ కూడా ఎప్పుడూ యూత్ లో చర్చకొస్తుంది. ఇక ఫ్యాషన్ సెన్స్ లోను ఈ తెలుగమ్మాయి తగ్గేదే లే! అంటోంది. ముంబై, దిల్లీ, కోల్ కతా, బెంగళూరు లాంటి మెట్రో నగరాల నుంచి వచ్చిన చాలా మంది టాప్ మోడల్స్ కి పోటీనిచ్చేంత మ్యాటర్ ఉంది ఈ బ్యూటీలో. గత కొంత కాలంగా శ్రీలీల ఇన్ స్టాలో స్పెషల్ ఫోటోషూట్లతో విరుచుకుపడుతోంది. తాజాగా షేర్ చేసిన ఫోటోషూట్ లో శ్రీలీల సంథింగ్ స్పెషల్ గా కనిపిస్తోంది. సింపుల్ గా నవ్వేస్తూ, హాఫ్ షోల్డర్ ఫ్రాక్‌లో ప్లెజెంట్ గా కనిపిస్తున్న ఈ బ్యూటీ గజిబిజి షూట్ లైఫ్ నుంచి రిలాక్స్ అవుతున్నట్టే కనిపిస్తోంది. ఈ అందాల భామ ప్రస్తుతం అరడజను సినిమాలతో బిజీ బిజీగా ఉంది. జూనియర్స్, మాస్ జాతర, లెనిన్ అనే చిత్రాల్లో నటిస్తోంది. మరోవైపు కార్తీక్ ఆర్యన్ సరసనా ఓ చిత్రంలో శ్రీలీల కథానాయిక. ఇది ఆషిఖీ ఫ్రాంఛైజీ నుంచి వస్తున్న సినిమాగా ప్రచారం ఉన్నా, అలాంటిదేమీ లేదని చిత్రబృందం తెలిపింది. పరాశక్తి అనే తమిళ చిత్రంలోను ఈ భామ నటించింది.

## అంచనాల్ని అమాంతం పెంచేసిన ‘శంబాల’ టీజర్



యంగ్ అండ్ వెర్సటైల్ హీరో ఆది సాయి కుమార్ నటిస్తున్న సూపర్ నేచురల్ థ్రిల్లర్ ‘శంబాల: ఎ మిస్టికల్ వరల్డ్’. షైనింగ్ పిక్చర్స్ బ్యానర్ పై రాజశేఖర్ అన్నభీమోజు, మహీధర్ రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రానికి యుగంధర్ ముని దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంలో అర్చన అయ్యర్, స్వాసిక, రవివర్మ, మధునందన్, శివకార్తీక్ వంటి వారు నటిస్తున్నారు. ఇప్పటి వరకు ఈ ‘శంబాల’ నుంచి వచ్చిన పోస్టర్‌లు, పాత్రల్ని రివీల్ చేస్తున్న తీరు అందరిలోనూ ఆసక్తిని పెంచేసిన సంగతి తెలిసిందే. రీసెంట్‌గానే ‘శంబాల’ మేకింగ్ వీడియోని కూడా రిలీజ్ చేసి అంచనాలు పెంచేశారు. ఇక తాజాగా ఈ చిత్రం నుంచి టీజర్‌ను రిలీజ్ చేశారు.

‘ఈ విశ్వంలో అంతు పట్టని రహస్యాలెన్నో ఉన్నాయి.. సైన్స్‌కి సమాధానం దొరకనప్పుడు మూఢ నమ్మకం అంటుంది.. అదే సమాధానం దొరికితే అదే తన గొప్పదనం అంటుంది’.. ‘పంచ భూతాలని శాసిస్తోందంటే ఇది సాధారణమైనది కాదు.. దీని ప్రభావం వల్ల మనం ఎలాంటి పరిస్థితుల్ని ఎదుర్కోవాల్సి వస్తుందో ఊహించలేం’.. ‘ఇప్పుడు ఈ రక్కసి క్రీడను ఆపాలంటే’.. అంటూ వచ్చిన వాయిస్ ఓవర్.. చూపించిన డైలాగ్స్‌తో సినిమా రేంజ్ ఏంటో అందరికీ అర్థం అవుతోంది.

ఇందులో ప్రవీణ్ కే బంగారి అందించిన విజువల్స్, శ్రీచరణ్ పాకాల ఇచ్చిన బీజీఎం అన్నీ కూడా నెక్స్ట్ లెవెల్లో ఉన్నాయి. పాన్ ఇండియన్ మూవీకి సరిపడా సబ్జెక్ట్, కంటెంట్ ఉందని ఈ టీజర్ చెప్పకనే చెప్పేస్తోంది. ఇక ఇందులో అంతరిక్షం నుంచి ఏదో ఒక అతీంద్రయ శక్తి ఉన్న ఉల్క, రాయి లాంటిది ఓ గ్రామంలో పడటం.. దాని ప్రభావంతో ఊర్లోని జనాలు చనిపోవడం, వింతగా ప్రవర్తించడం జరుగుతుంటుంది. దాన్ని ఛేదించేందుకు హీరో రావడం.. ఓ ఊరితో పోరాటం చేయడం వంటి ఆసక్తికరమైన అంశాలతో శంబాలను తెరకెక్కిస్తున్నారని టీజర్ చూస్తే అర్థం అవుతోంది. ఇక ఈ టీజర్‌తో మూవీ మీద ఒక్కసారిగా అంచనాలు పెంచేశారు.

## ‘కుబేర’కు డబ్బింగ్ పూర్తి చేసిన కింగ్ నాగార్జున



సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జున, రష్మిక మందన్న, హైలీ యాంటిసిపేటెడ్ పాన్-ఇండియా మూవీ శేఖర్ కమ్ముల ‘కుబేర’. అద్భుతమైన తారాగణంతో కుబేర ఇండియన్ సినిమాలో గేమ్-ఛేంజర్‌గా నిలవబోతోంది. కుబేర మూవీ జూన్ 20 న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. తాజాగా కింగ్ నాగార్జున ‘కుబేర’కు తన డబ్బింగ్ పూర్తి చేశారు. ఈ సందర్భంగా డబ్బింగ్ స్టూడియోలో నాగార్జున, శేఖర్ కమ్ముల, నిర్మాత పుష్కర్ రామోహన్ కలసి మాట్లాడుతున్న ఫోటోలని మేకర్స్ షేర్ చేశారు.

ఇప్పటికే విడుదలైన కుబేర ప్రమోషనల్ కంటెంట్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. పోయిరా మామ, ‘ట్రాన్స్ ఆఫ్ కుబేర’ చార్ట్ బస్టర్ రెస్పాన్స్ తో మ్యూజిక్ చార్ట్స్ లో టాప్ ట్రెండింగ్ లో వున్నాయి. ప్రమోషనల్ కంటెంట్ తో కుబేర మీద ఉన్న హైప్ నెక్స్ట్ లెవెల్ కి చేరుకుంది. క్యారెక్టర్ బేస్డ్ నరేటివ్స్ తో అదరగొట్టే శేఖర్ కమ్ముల ఈ చిత్రాన్ని నెవర్ బిఫోర్ గా తీర్చిదిద్దారు, ఇది ఈ సంవత్సరంలో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాలలో ఒకటిగా నిలిచింది. కుబేర తెలుగు, తమిళం, తెలుగు, హిందీ, కన్నడ, మలయాళ భాషలలో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా విడుదల కానుంది.

## ‘8 వసంతాలు’ హార్ట్ టచ్చింగ్ సెకండ్ టీజర్



ఫస్ట్ టీజర్‌తో ఒక సంచలనం సృష్టించిన తర్వాత’ 8 వసంతాలు’ చిత్ర నిర్మాతలు ఇప్పుడు సెకండ్ టీజర్‌ను రిలీజ్ చేశారు. టీజర్ మంచి ఎమోషనల్ ఎక్స్ పీరియన్స్ అందించింది. ప్రముఖ పాన్-ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఫణీంద్ర నర్సెట్టి దర్శకత్వం వహించారు. అనంతిక సనీల్‌కుమార్ ప్రధాన పాత్రలో నటించారు. టీజర్ విజువల్ గా కవితాత్మక సన్నివేశంతో ప్రారంభమవుతుంది. వర్షంలో తడిసిన అనంతిక, ఊటీకి వచ్చిన కొత్త తెలుగు రచయిత సంజయ్‌ను గమనిస్తుంది. “అతను పదాలని ప్రేమతో రాస్తే తడిసిన గులాబీ పువ్వుల్లా వుంటాయి. అదే కసితో రాస్తే పిన్ తీసిన గ్రెనేడ్ లా ఉంటాయి’అనే వాయిస్ సంజయ్ పాత్రని అద్భుతంగా ప్రజెంట్ చేసింది.”అమ్మాయిలకి కత్తి పట్టుకుని రౌద్ర రసం చూపేవాడు కంటే.. కన్నీళ్లు తుడుస్తూ కరుణ రసం చూపించేవాడు అంటేనే ఇష్టం” అనే డైలాగ్ యూనివర్సల్ గా కనెక్ట్ అవుతోంది. “ప్రేమ చేరుకోవడానికి ఒక గమ్యం కాదు, మనం చేయాల్సిన ప్రయాణం” అనే హార్ట్ టచ్చింగ్ లైన్ తో టీజర్ ముగుస్తుంది. ఇది సినిమా ఎమోషనల్ డెప్త్ ని తెలియజేస్తోంది. విజువల్ గా, ప్రతి ఫ్రేమ్ ఒక పెయింటింగ్ లా వుంది. విశ్వనాథ్ రెడ్డి అద్భుతమైన సినిమాటోగ్రఫీ, హేషమ్ అబ్దుల్ వహాబ్ మనసుని కదిలించే స్కోర్‌తో ఫణీంద్ర నర్సెట్టి అద్భుతమైన సంభాషణలు ప్రాణం పోసుకున్నాయి. మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణ విలువలు ఫస్ట్ క్లాస్.

## ‘మై లవ్’ ఆల్బమ్ సాంగ్ గ్రాండ్ లాంచ్

ప్రతిష్టాత్మక మెగా సూపర్ గుడ్ ఫిలిమ్స్ సమర్పణలో కిషోర్ తేజా, సాత్విక లీడ్ రోల్స్‌లో నటించిన మై లవ్ ఆల్బమ్ సాంగ్ గ్రాండ్ గా లాంచ్



అయ్యింది. SKT ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో వాకాడ అప్పారావు నిర్మించిన ఈ ఆల్బమ్ ప్రేక్షకుల మనసులను హత్తుకునే భావోద్వేగంతో కూడిన సంగీతం, రిఫ్రెషింగ్ విజువల్స్‌తో అదిరిపోయింది. ఈ సాంగ్ కి సురేష్ బనిశెట్టి సాహిత్యం అందించగా, క్రాంతి ఆచార్య మనసుని కదిలించే సంగీతాన్ని అందించారు. కపిల్ కపిలన్ అద్భుతంగా ఆలపించిన ఈ పాట మ్యూజికల్ లవర్స్ ని మెస్మరైజ్ చేసింది. కిషోర్ తేజా, సాత్విక కెమిస్ట్రీ లవ్లీగా వుంది. రామ్ రెడ్డి పన్నాలా కాన్సెప్ట్, డైరెక్షన్ హార్ట్ టచ్చింగ్ గా వుంది. జయపాల్ రెడ్డి నిమ్మల సినిమాటోగ్రఫీ విజువల్స్ ట్రీట్ ని అందించాయి. ఈ సాంగ్ ఇన్‌స్టెంట్ గా వైరల్ అయ్యింది. హీరో కిషోర్ తేజ మాట్లాడుతూ... మా డైరెక్టర్ రామ్ రెడ్డి ఈ పాట కోసం సినిమా స్థాయిలో కష్టపడ్డారు. చాలా అద్భుతంగా చేశారు. మా డీవోపీ జయపాల్ రెడ్డి చాలా హార్డ్ వర్క్ చేసి అద్భుతమైన విజువల్స్ ఇచ్చారు.

మేమంతా ఒక టీం గా ఈ సాంగ్ ని చేయడం జరిగింది. అందుకే ఇంత అద్భుతంగా వచ్చింది. ఈ పాట తెలుగు తమిళ్ హిందీ మూడు భాషల్లో విడుదల చేయడం చాలా ఆనందంగా ఉంది. క్రాంతి చాలా అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. పాట చూసి ఎలా ఉందో ఆడియన్స్ డిసైడ్ చేయాలి. మా టీం కి మీడియా సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను. మా నిర్మాత వాకాడ అప్పారావు గారు చాలా సపోర్ట్ చేశారు. వారి సపోర్ట్ తోనే సాంగ్ ఇంత అద్భుతంగా వచ్చింది. చాలా మంచి సాంగ్ ఇది. ఆడియన్స్ అందరూ చూసి లైక్ షేర్ సబ్‌స్క్రైబ్ చేయాలని కోరుకుంటున్నాను’ అన్నారు.

## జూలై 4న గౌతమ్ ‘సోలో బాయ్’



బిగ్ బాస్ షోతో పాపులర్ అయిన యంగ్ హీరో గౌతమ్ తాజా చిత్రం ‘సోలో బాయ్’ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. నవీన్ కుమార్ దర్శకత్వంలో సెవెన్ హిల్స్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సతీష్ కుమార్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో శ్వేతా అవస్తి, రమ్య పసుపులేటి హీరోయిన్లుగా మెరవనున్నారు. ఈ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌లో పోసాని కృష్ణ మురళి, అనిత చైదరి, అరుణ్ కుమార్, ఆర్కే మామ, షఫీ, డాక్టర్ భద్రం వంటి ప్రముఖులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఇప్పటికే విడుదలైన ‘సోలో బాయ్’ ఫస్ట్ లుక్ పోస్టర్, సాంగ్ సినీ లవర్స్‌ను ఆకర్షిస్తున్నాయి. తాజాగా రిలీజైన పోస్టర్‌లో గౌతమ్.. రమ్య పసుపులేటితో కలిసి కాలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో రొమాంటిక్ లుక్‌లో ఆకట్టుకున్నాడు. ఈ పోస్టర్ యూత్‌లో హైప్ క్రియేట్ చేస్తోంది. మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని జూలై 4న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. యూత్‌ఫుల్ కథతో, రొమాంటిక్ వైబ్‌తో, ఎంటర్‌టైన్‌మెంట్ డోస్‌తో ఈ సినిమా ప్రేక్షకులను ఫుల్ ఎంగేజ్ చేయనుంది/ గతంలో ‘ఆకాశ వీధుల్లో’ చిత్రంతో ఆకట్టుకున్న గౌతమ్ మరోసారి హీరోగా ఎలాంటి మ్యాజిక్ చేయబోతున్నాడో చూడాలి.

## మలయాళ చిత్రం ‘అలప్పుళ జింఖానా’ స్ట్రీమింగ్



కడుపుబ్బా గట్టిగా నవ్వేందుకు రెడీగా ఉండండి స్పోర్ట్స్, కామెడీ, డ్రామా వంటి ఎలిమెంట్స్‌తో థియేటర్స్‌లో ప్రేక్షకులను మెప్పించిన మలయాళ చిత్రం ‘అలప్పుళ జింఖానా’ ఇప్పుడు ఓటీటీలో ఆడియెన్స్‌ను అలరించటానికి తెలుగు , తమిళ్, కన్నడ మరియు హిందీ భాషల్లో సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ మాధ్యమం సోనీ లివ్‌లోఎక్స్‌క్లూజివ్‌గా జూన్13 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ‘అలప్పుళ జింఖానా’ కథలోకి వెళితే, ప్రధాన పాత్రధారి జోజో జాన్సన్ (నస్లెన్), ఓ కాలేజీ విద్యార్థి. ఇతడు ముచ్చటపడి తనకు నచ్చిన కాలేజీలోకి స్పోర్ట్స్ కోటా ద్వారా జాయిన్ కావటానికి బాక్సింగ్‌లో చేరతాడు.

అయితే కథ అసలు మలుపు అక్కడే తీసుకుంటుంది అతడు తన స్నేహితులతో కలిసి కఠినమైన, అసలు బాక్సింగ్‌ను నేర్పించే కోచ్ ఆంటోనీ జోషువా (లుక్‌మాన్ అవరాన్)ను కలిసినప్పుడు. పట్టుదల, శ్రమ, బాక్సింగ్‌లో తగిలే నిజమైన దెబ్బల గురించి మాట్లాడతాడు. దీని కోసం అతను ఎంచుకున్న షార్ట్ కట్ ప్రయాణంలో తనను తాను తెలుసుకుని కష్టపడతాడు. దీంతో ఆ జర్నీ అతనికొక మరుపురానిదిగా మారుతుంది. ఈ సందర్భంగా నస్లెన్ మాట్లాడుతూ “అలప్పుళ జింఖానా చిత్రంలో నేను జోజో పాత్రలో నటించటం మంచి అనుభూతినిచ్చింది. ఈ పాత్రలో నటించటం ద్వారా నాలోని బలహీనతలు, బలాలను తెలుసుకోగలిగాను. ఈ ప్రాజెక్ట్‌లో భాగం కావటం చాలా సంతోషంగా ఉంది. జూన్13న సోనీ లివ్ ద్వారా యావత్ దేశం ఈ చిత్రాన్ని వీక్షించనుంది” అన్నారు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. RNI: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**